


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 361, పేజీలు - 08

ఆదివారం, మే 25, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## టీమిండియా స్ఫూర్తితో

# 2047 నాటికి వికసిత భారత్

### - నీతిఆయోగ్ సమావేశంలో

### సీఎంలకు ప్రధాని మోదీ పిలుపు




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) టీమ్ ఇండియాలా అందరూ కలిసి పనిచేసి 2047 నాటికి భారత్ ను వికసిత్ భారత్ గా చేయాలని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగింది. 'వికసిత రాజ్యం, వికసిత భారత్ ఏ2047' అనే థీమ్‌తో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఇది 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రాష్ట్రాల కీలక పాత్రను ఈ సమావేశంలో చర్చించారు.

**- 2047 నాటికి వికసిత భారత్**

2047 నాటికి రాష్ట్రాల స్థాయిలో అభివృద్ధిని వేగవంతం చేయడం ద్వారా 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ అభిప్రాయపడింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీమ్ ఇండియా'గా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యమైనా సాధ్యమని ప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చారు. రాష్ట్రాలు తమ స్థానిక బలాలు, వాస్తవాలకు అనుగుణంగా దీర్ఘకాలి విజన్ డాక్యుమెంట్లను ను రూపొందించాలని సూచించారు. ఎంఎస్ఎంఈలు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నాయని గుర్తిస్తూ, గ్రామీణ నాన్-ఫార్మ్

2లో..

## సామాన్యులను చంపి

## తర్వాత సందేశాలు ఇవ్వడం పాక్ నైజం

### - ఐక్యరాజ్యసమితిలో వెల్లడించిన భారత్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌ను గట్టి దెబ్బ కొట్టేందుకు భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయం సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం. అయితే దీనిపై పాకిస్తాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని శనివారం ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ తిప్పికొట్టింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ ఉగ్రవాదానికి పాకిస్తాన్ ఇస్తున్న మద్దతు గురించి బహిర్గతం చేశారు. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్తాన్ పూర్తిగా మద్దతును నిలిపివేసే వరకు 65 ఏళ్ల క్రితం జరిగిన సింధు నదీ జలాల ఒప్పందం నిలిచి

2లో..

## బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు..

# ఢిల్లీ పెద్దలకు చందాలు

### - రేవంత్ పాలనపై మండిపడ్డ కేటీఆర్

- ఓటుకు నోటు కుంభకోణం ఎవరూ మర్చిపోలేదన్న మాజీ మంత్రి
- కాంగ్రెస్ డీఎన్‌ఏలోనే కరప్షన్ ఉందని తీవ్ర ఆరోపణ
- శనివారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ప్రెస్ మీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** యంగ్ ఇండియా నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు ఉండటం రాష్ట్రానికి అవమానకరం అన్నారు కేటీఆర్. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ ఓటములు, ఛీత్కారాలు ఎదుర్కొని సీఎం అయ్యాక మారారనుకుంటే ప్రజల పొరపాటే. ఆయన ఏమాత్రం మారలేదు. యంగ్ ఇండియా వెనుక కథేంటో ఈడీ ఛార్జిషీటు తేల్చి చెప్పింది. గతంలో ఓటుకు నోట్లు కేసులో రేవంత్ పాత్రను ఎవరూ మరిచిపోరు. ఇది సీటుకు మూటల కుంభకోణం. రేవంత్ రెడ్డి గురించి గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రూ.50 కోట్లు పెట్టి పీసీసీ చీఫ్ పదవిని

2లో..

## దేశంలో కొత్త కరోనా వేరియంట్లు

**- లక్షణాలు ఇవే, కేంద్రం అలర్ట్**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రోనా వైరస్‌ను పూర్తిగా అంతం అయిందని ఇప్పుడిప్పుడే ప్రపంచం మొత్తం ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో ఆ మహమ్మారి మరోసారి తన ఉనికిని చాటుకుంటోంది. ఇటీవల ఆసియా దేశాలైన హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్, చైనాల్లో ఒక్కసారిగా కొవిడ్ వైరస్ వ్యాప్తి చెందుతుండటం

2లో..

# టాలీవుడ్ రిటర్న్ గిఫ్ట్‌కు థాంక్స్



### - డైరెక్ట్‌గా రంగంలోకి దిగిన పవన్ కళ్యాణ్

- సినీ ఇండస్ట్రీకి కనీస మర్యాద, కృతజ్ఞత లేదని పవన్ ఆవేదన
- ముఖ్యమంత్రిని కలవకపోవడంపై డిప్యూటీ సీఎం అసంతృప్తి
- గత ప్రభుత్వ వేధింపులు మరిచారంటూ చురకలు
- సినిమా రంగానికి ప్రత్యేక పాలసీ
- వ్యక్తిగత టికెట్ ధరల వినతులు ఇక కుదరవని స్పష్టీకరణ

అమరావతి (ప్రశ్న న్యూస్) టాలీవుడ్ లో గత కొన్ని రోజులుగా థియేటర్ల వివాదంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఓ సంచలన ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడినట్లు ఓ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది

2లో..

## రేవంత్ డిమాండ్ల చిట్టా

**- ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు వెంటనే అనుమతించాలని విజ్ఞప్తి
- రీజనల్ రింగురోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలకు ఏకకాలంలో ఆమోదం తెలపాలని కోరిక
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్రమే భరిస్తుందని వెల్లడి



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత వృద్ధి అజెండాను చర్చించేందుకు న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం తెలంగాణ

2లో..

## నీతి ఆయోగ్ సమావేశంలో

# బ్లూ ప్రింట్ ప్రజంటేషన్

### - చంద్రబాబుని ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసలు కురిపించారు. వికసిత్ భారత్-2047, స్వర్ణాంధ్రపై ఏపి సీఎం చంద్రబాబు నాయుడు నివేదిక ఇచ్చారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ బ్లూప్రింట్ ప్రజంటేషన్‌పై ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలను అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు రూపొందించిన ప్రణాళిక ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు.

**2029 నాటికి పేదరికం నిర్మూలన**

ఈ సమావేశంలో వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండవ,

2లో..

## అంతర్గత విషయాలను అంతర్గతంగానే చర్చించాలి

**- కవిత లేఖపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు**

- పార్టీలో ప్రతి ఒక్కరూ కార్యకర్తలేనని, అందరికీ ఈ రూల్ వర్తిస్తుందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ప్రజాస్వామ్యబద్ధమైన పార్టీ అన్న కేటీఆర్
- పార్టీలో ఎవరైనా అధ్యక్షుడికి తమ సూచనలు చెప్పొచ్చని వివరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ లేఖ బయటకురావడంపై కవిత తీవ్రంగా మండిపడ్డారు. కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు చేరాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కాంగ్రెస్ కోవర్టులు ఉన్నారని, తన తండ్రికి తాను రాసిన లేఖ బయటకు రావడమే దీనికి నిదర్శనమని కవిత చెప్పారు. కవిత రాసిన లేఖపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ శనివారం స్పందించారు. పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన

2లో..

## పోలవరం ప్రాజెక్టు ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

- గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ
- కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ
- గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన
- ఏపీని అడ్డుకోవాలని సీడబ్ల్యూసీకి తెలంగాణ విజ్ఞప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో

2లో..

## లేఔట్లలో పార్కులు,

## రోడ్ల రక్షణ ప్రభుత్వ పూర్తి బాధ్యత

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**

- పది శాతం ప్లాట్ల రిజిస్ట్రేషన్ అయితేనే లేఔట్‌కు గుర్తింపు
- లేఔట్లలో మార్పులకు ప్లాట్ల యజమానుల అనుమతి తప్పనిసరి
- ప్రజావసరాలకు లేఔట్‌లో పది శాతం స్థలం కేటాయించాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజలందరి వినియోగం కోసం లేఔట్లలో కేటాయించిన పార్కులు, రహదారులు, ఇతర ఉమ్మడి స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన లేఔట్ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన నిపుణులు హాజరై అభిప్రాయాలు

2లో..

## పోటీల నుంచి వైదొలిగిన

## మిస్ ఇంగ్లాండ్-2025

**- స్పందించిన మిస్ వరల్డ్**

- కుటుంబ సభ్యుల అనారోగ్యం వల్లే మిల్లా పోటీల నుంచి తప్పుకున్నారని వెల్లడి
- మిల్లా కోరిక మేరకే ఇంగ్లాండ్ పంపే ఏర్పాట్లు చేశామని ప్రకటన
- ఇంగ్లాండ్ తరపున ప్రస్తుతం షార్లెట్ గ్రాంట్‌కు అవకాశం
- బ్రిటిష్ మీడియా తప్పుడు కథనాలు ప్రచురించిందన్న సంస్థ ఛైర్‌పర్సన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకే తలమానికంగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్నామంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న వేళ , ఒక్కసారిగా మిస్ ఇంగ్లాండ్ చేసిన వ్యాఖ్యలు పరువుపోయినట్లయ్యింది.

2లో..

## కేటీఆర్ మానసిక

## సమతుల్యం కోల్పోయారు

- రేవంత్‌పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన మహేశ్ గౌడ్
- ఇంట్లోని కుంపటితో కేటీఆర్ సతమతమవుతున్నారని ఎద్దేవా
- కవిత వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇంట్లో తలెత్తిన విభేదాలను తట్టుకోలేక, ఇంట్లో మరో అధికార కేంద్రం ఆవిర్భవించడంతో కేటీఆర్ మానసిక సమతుల్యం కోల్పోయి సీఎంపై నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారని

2లో..

## టీమిండియా స్ఫూర్తితో
# 2047 నాటికి వికసిత భారత్

ఉపాధి అవకాశాలు, పట్టణ అనధికార రంగ సవాళ్లపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలకు సంబంధించిన ఎంఎస్ఎంఈ మద్దతు కార్యక్రమాలు , స్కీముల గురించి వివరించారు.

### గ్రీన్ ఎకానమీపై చర్చ

భారతదేశం సుస్థిర అభివృద్ధి కోసం పునరుత్పాదక ఇంధనం, సర్క్యులర్ ఎకానమీపై చర్చలు జరిగాయి. రాష్ట్రాలు తమ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలనుస గ్రీన్ టెక్నాలజీల వృద్ధిపై తమ ప్రణాళికలు వివరించాయి. అలాగే పర్యాటకంలో ప్రధానమంత్రి మోదీ ప్రతి రాష్ట్రం ఒక ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఇది ఆర్థిక వృద్ధిని , ఉపాధి అవకాశాలను పెంచుతుందన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన జిల్లాలను వేగవంతం చేయడం, కేంద్ర-రాష్ట్ర సంయుక్త పథకాల పురోగతిని కూడా ఈ సమావేశంలో చర్చించారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలపై అంశాలపై చర్చలు జరిగాయి

### సహకార సమాఖ్య విధానం

కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాగా కలిసి పనిచేయాలని, ఇది అభివృద్ధి వేగాన్ని పెంచడానికి అవసరమని ప్రధాని మోదీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. గత దశాబ్దంలో భారత ఆర్థిక వ్యవస్థ 10వ స్థానం నుండి 5వ స్థానానికి చేరుకుందని, ఇప్పుడు మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని ఆయన లక్ష్యం నిర్దేశించారు. రాష్ట్రాలు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరాలను అభివృద్ధి చేయాలని మోదీ పిలుపునిచ్చారు.

### చంద్రబాబు ప్రజెంటేషన్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర' లక్ష్యాన్ని సాధించడానికి నీతి ఆయోగ్ నుండి ప్రత్యేక సహాయం కోరారు, ప్రతి కుటుంబంలో ఒక ఏఐ ప్రొఫెషనల్, ఒక పారిశ్రామికవేత్త సృష్టించాలనే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తమ రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రదర్శించారు . సమావేశం తర్వాత ప్రధానమంత్రితో పలు అంశాలపై మాట్లాడారు.

### హాజరు కాని ముగ్గురు ముఖ్యమంత్రులు

సమావేశానికి బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. బీజేపీయేతర ప్రభుత్వాల నుంచి తమిళనాడు (ఎం.కె. స్టాలిన్), తెలంగాణ (రేవంత్ రెడ్డి), పంజాబ్ (భగవంత్ మాన్), జార?ండ్ (హేమంత్ సోరెన్), నాగాలాండ్ (కాన్రాడ్ సంగ్మా), అరుణాచల్ ప్రదేశ్ (పెమా ఖండూ) హాజరయ్యారు. పుదుచ్చేరి, కర్ణాటక, కేరళ ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి హాజరు కాలేదు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ కూడా హాజరు కాలేదు. ఆయన స్థానంలో డిప్యూటీ సీఎంలు సమ్రాట్ చౌధరి ,విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు.

# సామాన్యులను చంపి తర్వాత సందేశాలు ఇవ్వడం పాక్ నైజం

ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ప్రపంచంలో ఏ మూలన ఉగ్రదాడి జరిగినా దానికి మూలాలు పాకిస్తాన్‌లోనే ఉంటాయని ఉగ్రవాదానికి ప్రపంచ కేంద్రంగా పాకిస్తాన్ ఉంటుందని పర్వతనేని హరీష్ తేల్చి చెప్పారు. గత 65 ఏళ్లలో పాకిస్తాన్ ఒప్పంద స్ఫూర్తిని ఉల్లంఘించి 3 యుద్ధాలు వేల సంఖ్యలో ఉగ్రదాడులకు పాల్పడిందని ఐక్యరాజ్యసమితిలో పర్వతనేని హరీష్ ఆరోపించారు. ఒప్పంద నిబంధనల్లో మార్పులను నిరోధించడం ద్వారా పాకిస్తాన్ తన బాధ్యతలను పూర్తిగా విస్మరించిందని చివరకు ఆపరేషన్ సిందూర్ వంటి సైనిక చర్యలకు అది దారితీసిందని వెల్లడించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తిన పాకిస్తాన్ ప్రతినిధి "నీరు జీవం, యుద్ధ ఆయుధం కాదు" అని వ్యాఖ్యానించిన తర్వాత దానికి కౌంటర్‌గా పర్వతనేని హరీష్ తిప్పికొట్టారు. ఎగువన ఉన్న దేశంగా భారత్ ఎప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరించిందని ఈ సందర్భంగా పర్వతనేని హరీష్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ నిజస్వరూపాన్ని తెలిపే నాలుగు కీలక అంశాలను ఆయన ప్రస్తావించారు.

### ఒప్పందాలను ఉల్లంఘించడం

65 ఏళ్ల క్రితం సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఒక మంచి విశ్వాసంతో భారత్ కుదుర్చుకుందని ఆ ఒప్పందం ప్రవేశిక ఎంత స్నేహ భావంతో ఎలా ముగించారో వివరిస్తుందని పర్వతనేని హరీష్ పేర్కొన్నారు. అయితే గత ఆరున్నర దశాబ్దాలుగా భారతదేశంపై పాకిస్తాన్ 3 యుద్ధాలు, వేలాది ఉగ్రదాడులను చేసి ఒప్పందం స్ఫూర్తిని ఉల్లంఘించిందని తెలిపారు. గత 4 దశాబ్దాల్లో పాకిస్తాన్ చేసిన ఉగ్రదాడుల్లో 20 వేల మందికి పైగా భారతీయులు మరణించారని వెల్లడించారు. ఈ 40 ఏళ్లలో భారత్ అసాధారణ సహనాన్ని, ఔదార్యాన్ని ప్రదర్శించిందని తెలిపారు. పాకిస్తాన్ ప్రభుత్వ సహాయంతో సరిహద్దు ఉగ్రవాదం భారత పౌరుల జీవితాలు, మత సామరస్యం, ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుందని తేల్చి చెప్పారు.

### ప్రాథమిక మార్పులు

ఈ 65 ఏళ్లలో సరిహద్దు ఉగ్రదాడుల ద్వారా రెండు దేశాల మధ్య భద్రతాపరమైన ఆందోళనలు పెరగడం మాత్రమే కాకుండా స్వచ్ఛమైన శక్తిని ఉత్పత్తి చేయడానికి, వాతావరణ మార్పు, జనాభా మార్పు కోసం పెరుగుతున్న అవసరాలపరంగా కూడా అనేక మార్పులు చోటు చేసుకున్నాయని భారత రాయబారి తెలిపారు. ఆపరేషన్ల భద్రత, సామర్థ్యం.. నీటి వినియోగాన్ని నిర్ధారించడానికి ఆనకట్ట మౌలిక సదుపాయాల కోసం టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. కొన్ని పాత డ్యామ్‌లు తీవ్రమైన భద్రతా సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అయితే పాకిస్తాన్ ఈ మౌలిక సదుపాయాలకు ఎలాంటి మార్పులను, ఒప్పందం కింద నిబంధనల సవరణలను అడ్డుకుంటోందని తెలిపారు. 2012లో జమ్మూ కాశ్మీర్‌లోని తులబుల్ నావిగేషన్ ప్రాజెక్ట్‌పై ఉగ్రవాదులు దాడి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి ఉగ్రదాడులు భారత ప్రాజెక్ట్‌ల భద్రతను, పౌరుల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయని వెల్లడించారు.

### పాకిస్తాన్ తిరస్కరణ

గత రెండేళ్లలో అనేక సందర్భాలలో మార్పులపై చర్చించడానికి పాకిస్తాన్‌ను భారత్ అధికారికంగా అడిగితే పాకిస్తాన్ తిరస్కరిస్తూనే ఉందని హరీష్ పర్వతనేని తేల్చి చెప్పారు. పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానంతో భారత్ చట్టబద్ధమైన హక్కులను పూర్తిగా వినియోగించుకోవడాన్ని అడ్డుకుంటోందని వెల్లడించారు.

### ఒప్పందం నిలిపివేత

ఈ నేపథ్యంలోనే భారత్ చివరికి ఈ సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేసినట్లు ప్రకటించిందని తెలిపారు. ఉగ్రవాదానికి ప్రపంచ కేంద్రంగా ఉన్న పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును నిలిపివేసే వరకు ఈ ఒప్పందం అలాగే రద్దు చేసి ఉంటుందని ప్రకటించారు. సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించింది పాకిస్తానే అని స్పష్టమవుతోందని చెప్పారు.

## లేఔట్లలో పార్కులు, రోడ్ల రక్షణ
# ప్రభుత్వ పూర్తి బాధ్యత

పంచుకున్నారు.లేఔట్ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సదస్సులో చర్చించారు. లేఔట్‌ను అధికారికంగా గుర్తించాలంటే, అందులోని ప్లాట్లలో కనీసం పది శాతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికావాలని నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఒకవేళ అనుమతి పొందిన లేఔట్‌లో మార్పులు చేయాల్సి వస్తే, ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులందరి సమ్మతితోనే సవరించిన ప్లాన్‌కు ఆమోదం తెలపాలని అభిప్రాయపడ్డారు. ప్రతి లేఔట్‌లోనూ మొత్తం విస్తీర్ణంలో పది శాతం భూమిని పార్కులు, ఆటస్థలాలు, ఇతర ప్రజావసరాల కోసం కేటాయించాలని నిపుణులు సూచించారు. లేఔట్‌కు అనుమతినిచ్చింది పంచాయతీ, మున్సిపాలిటీ, డీటీసీపీ లేదా హెచ్ఎండీఏ వంటి ఏ సంస్థ అయినా, అందులోని పార్కులు, రహదారులు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలపై పూర్తి హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని రంగనాథ్ తెలిపారు. కనీసం ఒక ఎకరం నుంచి ఎంత పెద్ద విస్తీర్ణంలోనైనా లేఔట్లు వేసుకోవచ్చని ఆయన సూచించారు.

వ్యవసాయ భూమి లేఔట్‌గా మారిన తర్వాత ఆ సమాచారం రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. దీని కారణంగా, అసలు యజమానుల తర్వాతి తరం వారు పాత పాసు పుస్తకాల ఆధారంగా ఆ స్థలాలను తమ వ్యవసాయ భూమిగా భావించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని నిపుణులు సదస్సు దృష్టికి తెచ్చారు. సమావేశం అనంతరం, శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గం చెరువు పరిరక్షణకు కృషి చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ప్రశాంతి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. చెరువును కాపాడటంలో ఆయన చొరవ చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు..
# ఢిల్లీ పెద్దలకు చందాలు

తెచ్చుకున్నారని చెప్పడం నిజం కాదా?పీసీసీ చీఫ్ పదవి కోసం ఆనాడు రేవంత్ డబ్బులు ఇచ్చారు. ఇప్పుడు తన సీఎం పదవిని కాపాడుకునేందుకు తెలంగాణ నుంచి మూటలు ఢిల్లీకి పంపుతున్నారు. యావత్ తెలంగాణ పరువుతీసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. కర్ణాటక సీఎంగా ఉన్న సమయంలో యడ్యూరప్ప పేరు హౌసింగ్ స్కామ్ లో ఆయన పేరు రాగా రాజీనామా చేసి, విచారణ చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆరోపణలు వచ్చినప్పుడు నిజాయితీ, నైతికత ఉంటే రేవంత్ రెడ్డి వెంటనే సీఎం పదవి నుంచి తప్పుకోవాలి. లేక కాంగ్రెస్ పెద్దలు ఆయనను సీఎం పదవి నుంచి తప్పించాలి. మూటల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మూటలతోనే సీఎం పదవిని కాపాడుకున్నారని ఈడీ సైతం చెబుతోంది.16 నెలల్లో 44సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి కథ ఏంటో తేలిపోయింది. తనను కేసుల నుంచి తప్పించేందుకు రేవంత్ రెడ్డి చీకట్లో అమిత్ షా కాళు పట్టుకుంటున్నారు. ఆయనకు ఇద్దరు బాస్‌లు. ఓ బాస్ రాహుల్ గాంధీ అయితే.. మరో బాస్ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా. ఏడాదిన్నరలో రేవంత్ రెడ్డి చేసింది బీఆర్ఎస్ నేతలపై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీ బాసులకు వేల కోట్ల చందాలు. అన్ని విషయాలు మాట్లాడే రాహుల్ గాంధీ నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జ్ షీటులో రేవంత్ రెడ్డి పేరు వస్తే ఎందుకు నోరు విప్పడం లేదని' కేటీఆర్ ప్రశ్నించారు.(నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లు ఉంటాయని రేవంత్ రెడ్డికి తెలుసు. ఆ కేసులో రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారంటే ఈడీ ఛార్జిషీటుతో అందరికీ తెలిసింది. ఛార్జిషీటులో రేవంత్ రెడ్డి పేరు ఉంటదన్న సమాచారంతోనే ఆయన మౌనంగా ఉన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్ పట్టుకుని తిరుగుతాడు. కానీ తెలంగాణ సీఎంపై వచ్చిన ఆరోపణలపై స్పందించి రేవంత్ రెడ్డిని రాజీనామా చేపించాలి. ఆ పార్టీకి నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ రెడ్డిని పదవి నుంచి తప్పించాలి. కర్ణాటకలో అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను తప్పించాలని అక్కడి బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కానీ తెలంగాణలో మాత్రం సీన్ రివర్స్. రేవంత్ రెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు, ఈడీ ఛార్జిషీటులో పేరున్నా సీఎంపై బీజేపీ నేతలు ఒక్క మాట మాట్లాడటం లేదు. మీరు, మీరు కుమ్మక్కై పరస్పరం అవినీతి ప్రోత్సహించుకుంటూ కాపాడుకుంటున్నారు. పొంగులేటి ఇంట్లో ఈడీ దాడుల సమయంలో నోట్ల కట్టలు లెక్కించేందుకు మెషీన్లు వెళ్లాయని ప్రచారం కావడం నిజం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# దేశంలో కొత్త కరోనా వేరియంట్లు

అది కాస్తా భారత్‌లోనూ కనిపించడం ఇప్పుడు కొత్త భయాలను కలిగిస్తోంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోనే కొత్తగా కొవిడ్ కేసులు వెలుగు చూస్తుండటంతో రాష్ట్రాలు అలర్ట్ అవుతున్నాయి. ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఆస్పత్రులను అప్రమత్తం చేసి ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధం అవుతున్నాయి.

### కొత్త వేరియంట్లు, కేసుల వివరాలు

ఇండియన్ సార్స్ కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం భారత్‌లో కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1. ఎల్ఎఫ్.7లను గుర్తించారని పేర్కొంది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్‌లో వెలుగుచూడగా ఎల్ఎఫ్.7కు సంబంధించిన 4 కేసులు ఈ నెలలోనే తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో నమోదయ్యాయి. ఇక గత మూడేళ్లలో తొలిసారిగా ఢిల్లీలో 23 మందికి కరోనా వైరస్ సోకినట్లు తెలుస్తోంది. దీంతో ఢిల్లీ ప్రభుత్వం ఆస్పత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యతను చూసుకోవాలని సూచించింది. మరోవైపు.. కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయి. అయితే కొత్త కొవిడ్ కేసులు నమోదవుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువగానే ఉందని బాధితులు 4 రోజుల్లో కోలుకుంటున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించడం కాస్త ఊరట కలిగిస్తోంది. అయినప్పటికీ కరోనా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది.

### అంతర్జాతీయ వ్యాప్తి, లక్షణాలు

ఇటీవలి కాలంలో ఆసియా దేశాలు ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్ సహా చైనాలోనూ కొవిడ్ వ్యాప్తి వేగంగా జరుగుతోంది. వారం రోజుల వ్యవధిలోనే వేల సంఖ్యలో కరోనా కేసులు వెలుగు చూస్తుండటంతో అక్కడి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ వైరస్ వ్యాప్తికి జేఎన్ 1 వేరియంట్, దాని సబ్ వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్ 1 సబ్ వేరియంట్లు అయిన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ వెల్లడించింది.

ఈ వైరస్ సోకిన వారిలో జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక జేఎన్ 1 రకం వేరియంట్‌ను వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్ మాత్రమేనని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. అయితే ఇది ఆందోళన కలిగించే రకం కాదని ఇదివరకే స్పష్టం చేసింది. అయితే వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు, ప్రజల్లో ఇమ్యూనిటీ తగ్గడం కూడా ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## టాలీవుడ్
# రిటర్న్ గిఫ్ట్‌కు థాంక్స్

కావస్తున్నా తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారా? అని ఆ సందర్భంగా ప్రశ్నించారు. "ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు" అని ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఎలా ఛీత్కరించిందో మరచిపోయినట్లున్నారని ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు, సినిమా రంగం అభివృద్ధినే చూస్తుందన్నారు.తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటులను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించుకొని ఇక్కట్ల పాలుజేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరచిపోయినట్లున్నాయి. కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు కూడా స్పష్టంగా చెప్పాయి.గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో థియేటర్ల దగ్గర తహసీల్దార్లను నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? అని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు? అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని వంటి నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా పవన్ కల్యాణ్ తెలిపారు. అయినప్పటికీ ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమా టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న పవన్ కల్యాణ్ కి తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని ఉప ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. ఈ రిటర్న్ గిఫ్ట్ కు కృతజ్ఞతలు తెలియచేశారు" అని ప్రెస్ నోట్ లో పేర్కొన్నారు.సినిమా రంగం అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన చేశారని, ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం కాంప్రహెన్సివ్ ఫిల్మ్ డెవలప్మెంట్ పాలసీని ప్రకటిస్తారని తెలిపారు. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదని సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తారన్నారు.

రాష్ట్రంలో సినిమా రూపకల్పన నుంచి వాణిజ్యం వరకూ 24 విభాగాల్లో నైపుణ్యాలు పెంపుదల అధునాతన సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పవన్ కల్యాణ్ యోచిస్తున్నారు. కాంప్రహెన్సివ్ ఫిల్మ్ డెవలప్మెంట్ పాలసీ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో సినిమా రంగం అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలియజేసారు.

# రేవంత్ డిమాండ్ల చిట్టా

రాష్ట్రానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం, సహకారం కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం ఈ విజ్ఞప్తులను సమర్పించారు.

### హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులు

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రజా రవాణాను బలోపేతం చేయడానికి మెట్రో రైలు వ్యవస్థ విస్తరణ అత్యవసరం. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను త్వరగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు. పట్టణాభివృద్ధి శాఖను ఈ విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ నగరంలో ట్రాఫిక్‌ను గణనీయంగా తగ్గించడమే కాకుండా, కాలుష్యాన్ని నియంత్రించి, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని సీఎం వివరించారు.

### రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు సమగ్ర ఆర్థిక సహాయం

హైదరాబాద్ చుట్టూ ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం కోరారు. ముఖ్యంగా, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు అయ్యే ఖర్చులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు అమలు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చాటుతుంది. ఆర్ఆర్ఆర్ పూర్తి అయితే.. హైదరాబాద్ చుట్టూ పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కొత్త ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి.

### ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్

రాష్ట్ర అభివృద్ధికి రవాణా మౌలిక సదుపాయాలు ఎంత కీలకమో నొక్కిచెబుతూ, ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కోరారు. ఈ రైల్వే లైన్ రాష్ట్రంలోని లోపలి ప్రాంతాల నుండి హైదరాబాద్‌కు, అక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు సరకు రవాణాను సులభతరం చేస్తుంది.

### హైదరాబాద్ డ్రై పోర్టు ఏర్పాటు, మచిలీపట్నం అనుసంధానం

హైదరాబాద్ సమీపంలో ఒక డ్రై పోర్టు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రధాని మోదీకి తెలిపారు. ఈ డ్రై పోర్టు తెలంగాణకు అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా మారడానికి సహాయపడుతుంది. ఈ డ్రై పోర్టును ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి ఒక గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, ఒక గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కూడా సీఎం ప్రధానిని కోరారు. ఈ అనుసంధానం తెలంగాణ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు సులభంగా చేరుకోవడానికి దోహదపడుతుంది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది. నీతి ఆయోగ్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ విజ్ఞప్తులు తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందిస్తే.. తెలంగాణ రాష్ట్రం వేగవంతమైన వృద్ధిని సాధించగలుగుతుంది.

# నీతి ఆయోగ్ సమావేశంలో బ్లూ ప్రింట్ ప్రజంటేషన్

మూడవ శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని సమావేశంలో అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని చెప్పుకొచ్చారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోరారు.

### స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఒప్పందం కర్నూలులో డ్రోన్ సిటీ ప్లాన్, డిజిటల్ గవర్ననెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అలాగే ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు చెప్పుకొచ్చారు. 'స్థానిక ఎన్నికల్లో ఇద్దరు బిడ్డల నిబంధన రద్దు. మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచాం. ప్రతి జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, రాష్ట్ర పురోగతిని కొలిచేందుకు 523 కీలక సూచికలు సిద్ధం. ప్రతి కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు తన బ్లూ ప్రింట్‌లో వెల్లడించారు.

### వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా చంద్రబాబు ప్రజంటేషన్

రాష్టవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్క్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నాం 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం చేస్తున్నాం అని చెప్పుకొచ్చారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే వివిధ అంశాలను తన ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ప్రస్తావించారు. సీఎం ప్రజెంటేషన్‌లో వివిధ అంశాలు వికసిత్ భారత్‌కు ఉపయోగపడేలా ఉన్నాయని ఈ సందర్భంగా ప్రధాని మోడీ కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీ ప్రతిపాదనలను పరిశీలించాలని ప్రధాని నరేంద్రమోడీ సూచించారు. దేశంలో యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోడీ ధైర్యంగా నాయకత్వం వహించారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశంసించారు.

# పోలవరం ప్రాజెక్టు ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# అంతర్గత విషయాలను అంతర్గతంగానే చర్చించాలి

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని అంతర్గత విషయాలను పార్టీలో అంతర్గతంగానే చర్చించాలని హితవు పలికారు. పార్టీలో తనతో సహా అందరూ కార్యకర్తలేనని, ఈ నియమం అందరికీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. వాస్తవానికి నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై మాట్లాడేందుకు కేటీఆర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. అయితే, కవిత లేఖపై స్పందించాలంటూ మీడియా ప్రతినిధులు కోరగా ఆయన ముక్తసరిగా స్పందించారు. రెండు ముక్కల్లో విషయం తేల్చేసి, దానిపై ఇక మాట్లాడేదీ లేదని చెప్పారు. పార్టీలో దయ్యాలు ఉన్నారని కవిత చేసిన ఆరోపణలపై ఏమంటారని అడగగా ప్రస్తుతం తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్, దయ్యం రేవంత్ రెడ్డి అని చెప్పారు. రాష్ట్రానికి పట్టిన ఆ శనిని, ఆ దయ్యాన్ని వదిలించడంపైనే తాము, తమ పార్టీ దృష్టి సారించిందని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో కోవర్టులు ఉన్నారన్న ఆరోపణలపై స్పందిస్తూ ప్రతీ పార్టీలోనూ కోవర్టులు ఉంటారని, సమయం వచ్చినప్పుడు వారు ఎవరనేది బయటపడుతుందని వివరించారు. బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని, ప్రజాస్వామ్యబద్ధమైన పార్టీ అని కేటీఆర్ చెప్పారు. పార్టీలో ఏ కార్యకర్త అయినా తన అభిప్రాయాలను, సూచనలను అధ్యక్షుడికి తెలియజేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ అభిప్రాయ వెల్లడి అనేది మౌఖికంగా, లేఖల ద్వారా, ఫోన్ ద్వారా, నేరుగా కలిసి మాట్లాడడం ద్వారా ఇలా వివిధ పద్ధతులలో జరుగుతుంటుందని వివరించారు. అయితే, కొన్ని విషయాలను అంతర్గతంగా చర్చించాల్సి ఉంటుందని, వాటిని అంతర్గతంగానే చర్చించాలని కేటీఆర్ చెప్పారు. కాగా, ప్రెస్ మీట్ పూర్తయ్యేవరకూ కేటీఆర్ తన సోదరి కవిత పేరెత్తకపోవడం గమనార్హం.

## పోటీల నుంచి వైదొలిగిన మిస్ ఇంగ్లాండ్-2025

ఈనెల 7వ తేది నుంచి హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు ఈ నెలాఖరు వరకూ కొనసాగునున్నాయి. ప్రతీ రోజూ తెలంగాణలో వివిధ పర్యాటక ప్రాంత్లాలు, చారిత్రాత్మక కట్టడాల వద్దకు ప్రపంచ సుందరీమణులను తీసుకెళుతున్నారు. అక్కడే ర్యాంప్ వాక్ లు, సంప్రదాయ అలకరణలు చేయిస్తున్నారు మిస్ వరల్డ్ నిర్వాహకులు. అలా తెలంగాణలో అద్భుతంగా మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయని అంతా అనుకుంటున్న సమయంలో తాజాగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.ఈ మిస్ వరల్డ్ పోటీలు బోరింగ్ ఉన్నాయని, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ పోటీలలో పాల్గొనడం వేశ్యను తలపించేలా ఉందని తీవ్ర విమర్శలు చేసింది మిల్లా మాగీ. అందుకే తాను ఈ పోటీల నుంచి మధ్యలోనే తప్పుకున్నాని చెబుతూ యూకేలో ఓ మీడియా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పేర్కొంది. హైదర్షాబాద్ నుంచి యూకే వెళ్లిన తరువాత ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్న ఈ ఇంటర్వ్యూలో హైదరాబాద్ మిస్ వరల్డ్ పోటీలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది మిల్లా మాగీ.హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న తనకు తీవ్ర నిరాశ కలిగిందని, ఇక్కడ వేశ్యను తలపించేలా నిర్వహాకులు వ్యవహరిస్తున్నారని, మిస్ వరల్డ్ పోటీల కాకుండా అదేదో కోతుల ప్రదర్శనలా జరుగుతోందని ఆరోపించింది. 74 ఏళ్ల మిస్ వరల్డ్ పోటీలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని,అందుకే తాను పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిపింది. అల్పాహార సమయంలో, ప్రవేటు ఈవెంట్స్ జరుగుతున్న సందర్భంలో డబ్బు,హెూదా ఉన్న పురుషులు,స్పాన్సర్ మధ్య నిరంతరం మేకప్ మార్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. మీరు అలాంటి డ్రస్సులే వేసుకోవాలని చెప్పడం వేశ్యను తలపించేలా ఉందని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ నిర్వహణ ,ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైనట్లు యూకే ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తెలిపింది.

### మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలను ఖండించిన నిర్వాహకులు..

మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై నిర్వాహకులు స్పందించారు. అవన్నీ అవాస్తవాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ మాట్లాడుతూ "మిస్ ఇంగ్లాండ్ 2025 మిస్ వరల్డ్ పోటీల నుంచి వైదొలగడం గురించి బ్రిటిష్ పత్రికల్లో ఇటీవల ప్రసారమైన మీడియా నివేదికలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఖండిస్తోంది. ఈ నెల ప్రారంభంలో, మిల్లా మాగీ తన తల్లి అనారోగ్యంతో బాధపడుతోందని, కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా పోటీ నుంచి వెళ్లిపోయారు. ఆమె వెళ్లిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్‌లో 1వ రన్నరప్ అయిన షార్లెట్ గ్రాంట్ తన దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ముందుకు వచ్చారు. షార్లెట్ బుధవారం భారతదేశానికి చేరుకుంది, అప్పటి నుంచి ఆమెను మిస్ వరల్డ్ పోటీలోకి హృదయపూర్వకంగా స్వాగతించాం.దురదృష్టవశాత్తూ, భారత్‌లో తన అనుభవం గురించి మిల్లా మాగీ చేసినట్లు కొన్ని యూకే మీడియా సంస్థలు తప్పుడు, పరువు నష్టం కలిగించే ప్రకటనలు ప్రచురించాయని మా దృష్టికి వచ్చింది. అవన్నీ తప్పుడు కథనాలు,వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయి అంటూ ఓ వీడియోని విడుదల చేశారు హైదరాబాద్ లో మిస్ వరల్డ్ నిర్వాహకులు. ఆ వీడియోలో హైదరాబాద్ లో ఫుడ్ బాగుంది. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయలు చక్కగా ఉన్నాయి. బాగా ఎంజాయ్ చేస్తున్నానంటూ మిల్లా మాగీ మాట్లడింది. ఇలా యూకే వెళ్లిన తరువాత అక్కడ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిల్లా తీవ్ర ఆరోపణలు చేస్తే, మిస్ వరల్డ్ నిర్వాహకులు దానికి పోటీగా ఆమె ఇక్కడ ఉన్నప్పుడు మాట్లడిన మరో వీడియోను విడుదల చేశారు.

## కేటీఆర్ మానసిక సమతుల్యం కోల్పోయారు

ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన పొరపాట్లను కవిత బహిరంగంగా ప్రస్తావించారని, ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేటీఆర్ ఇప్పుడు రేవంత్ రెడ్డిపై ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో కేసీఆర్‌కు నోటీసులు జారీ కావడంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని కవిత చేసిన వ్యాఖ్యలతో స్పష్టమవుతోందని తెలిపారు. పార్టీ నాయకత్వం కోసం కవిత, కేటీఆర్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొందని, ఇదే సమయం కోసం హరీశ్ రావు కూడా ఎదురుచూస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే మూడు ముక్కలు కావడం ఖాయమని, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయ చిత్రపటం నుంచి బీఆర్ఎస్ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్ ప్రస్తుతం ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ఆయన చుట్టూ ఉన్నది ఎవరో ప్రజలందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు.

## కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



కూకట్ పల్లి (ప్రశ్ననూస్) తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యుజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్**
**ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూల్ (ప్రశ్న న్యూస్) ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ , ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# జలమండలి ఎండీతో ఎమ్మెల్యే,సిఇవో భేటీ

- సిఎం ఫోన్ తో బోర్డు అధికారులతో సమావేశం అయిన హెచ్ఎండబ్యుఎస్ఎస్బీ ఎండీ అశోక్ కుమార్ రెడ్డి.
- రెండు గంటల పాటు హాట్ హాట్ గా జరిగిన చర్చ.
- గత పాలకుల నిర్లక్ష్యమే కంటోన్మెంట్ అభివృద్ధి చోటు చేసుకోలేదు ఎమ్మెల్యే.
- గతంలో అధికారంలో సొంత పార్టీ ఉన్నప్పటికీ నిధులు, అభివృద్ధికి ఆమడ దూరంలో, స్థానిక ఎమ్మెల్యే,బోర్డు సభ్యులు వారే అయినా నీళ్ళు,క్రీడా మైదానం డెవలప్మెంట్ శూన్యం.
- కంటోన్మెంట్ సిఇవో సాహసోపేతమైన నిర్ణయాలు భావి తరాలకు నిలయాలు: ఎమ్మెల్యే





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పనలో ప్రతి రోజూ సంబంధింత అధికారులతో భేటీ అవుతున్నారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్.ఈ నేపథ్యంలో మొన్న జరిగిన బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లిన విషయం అందరికి తెలిసిందే.అలాగే నిన్న బోర్డు సమావేశం మందిరంలో హెచ్ఎండబ్యుఎస్ఎస్బీ ఎండీ అశోక్ కుమార్ రెడ్డి, సిఇవో మధుకర్ నాయక్ తో కంటోన్మెంట్ నియోజకవర్గంలో నెలకొన్న మంచి నీటి సరఫరా విషయంలో ఉదయం 11:30 నిమిషాలకు మొదలైంది.ఎనిమిది వార్డుల్లో నీటి కష్టాలకు ఏ విధంగా చెక్ పెట్టాలి అని రెండు గంటల పాటు బోర్డు రూం లో చర్చించిన వాటర్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్,వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ కుమార్ రెడ్డి. మేన్ పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా తక్కువగా ఉండడంతో సమావేశంలో ఎంజిడి పెంచాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు.అప్పుడైతనే బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు కాస్త ఊరట కల్గుతుంది. కంటోన్మెంట్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ చరిత్ర సృష్టిస్తున్నారనడానికి ఈ భేటి ఓం నిదర్శనం.ఎమ్మెల్యే చొరవతో బోర్డు పరిధిలో ఉన్ ధొబి గట్ క్రీడా మైదానం అభివృద్ధికి 23.5 కోట్లతో స్పోర్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంవోయు జరిగింది,గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రజా ప్రతినిధులు అభివృద్ధి కోసం పాటుపడిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.అలాగేఎన్నడూ జరగని విధంగా కంటోన్మెంట్ నీటి సమస్య తీర్చడానికి నేడు హెచ్ఎండబ్యుఎస్ఎస్బీ ఎండి అశోక్ రెడ్డి,కంటోన్మెంట్ సిఈవో మధుకర్ నాయక్ తో పాటు సంబంధిత అధికారులందరితో సమన్వయ సమావేశం నిర్వహించి సమస్యల పై చర్చించారు. కంటోన్మెంట్ బోర్డు ప్రజల నీటి సమస్య తీర్చడం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ నిరంతరం శ్రమిస్తున్నారు.నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అయిన సందర్భంగా కంటోన్మెంట్ లోని పలు సమస్యలతో పాటు నీటి సమస్యను కూడా ఆయన దృషికి తీసుకువెళ్లిన విషయం విదితమే.సిఎం తక్షణమే స్పందించి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నిన్న శనివారం కంటోన్మెండ్ బోర్డు కార్యాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ కు సంబంధించిన అధికారులు, కంటోన్మెంట్ బోర్డు వాటర్ వర్క్స్ అధికారులు సమావేశమై ప్రభుత్వం అధనంగా సరఫరా చేయనున్న 1 ఎంజిడి వాటర్ ను ఎలా నిల్వ చేయాలి, ఏవిధంగా సరఫరా చేయాలి అన్న అంశంపై కూలంకుషంగా చర్చించారు. కంటోన్మెంట్ లో నీటిని నిల్వ చేసుకోవడానికి కావలసిన వసతులు పూర్తి స్థాయిలో లేనందున,స్థలం కేటాయిస్తే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లు,పంప్ హౌజ్ లు అవసరమైతే రిజర్వాయర్ కూడా నిర్మించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని ఎమ్మెల్యే పదే పదే బోర్డు సిఇవో మధుకర్ నాయక్ కు గుర్తు చేస్తున్నారు.వీలైనంత త్వరగా రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు స్పందించి స్థలాలు కేటాయిస్తే, కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది.అలాగే కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే అభివృద్ధి సాధ్యం కాదని, గతంలో ఉన్న ప్రభుత్వాలు, కంటోన్మెంట్ బోర్డుకు మధ్య సమన్వయం లేక సాకులు చెబుతూ అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే గుర్తు చేశారు.కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం ముఖ్యం కాబట్టి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కంటోన్మెంట్ లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి సుముఖంగా ఉన్నారని,అందుకు సంబంధించిన ప్రతిపాదనలు అందచేస్తే చాలు అన్ని రకాలుగా సహకరిస్తానని హామి ఇచ్చారని ఎమ్మెల్యే పలు సందర్భాల్లో పేర్కొన్నారు. కేవలం సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపడం కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కంటోన్మెంట్ నీటి సమస్య తలెత్తకుండా ప్లానింగ్ చేయడం జరగాలని, కంటోన్మెంట్ సమస్యలు పరిష్కరించడానికి చొరవ తీసుకున్న సిఈవో మధుకర్ నాయక్,వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా నియోజకవర్గం ప్రజలతరపున ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఎం బ్రజేష్,జిఎం లు రాజశేఖర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,వినోద్, కంటోన్మెంట్ సిఈవో ముధుకర్ నాయక్, కంటోన్మెంట్ వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

### దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ







యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్టకు శనివారం భారీగా తరలివచ్చిన భక్తులు. వేసవి సెలవులతో ఆలయ పరిసరాల్లో పెరిగిన రద్దీ. ధర్మదర్శనానికి సుమారు మూడు గంటల నిరీక్షణ. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి రెండు గంటల సమయం. భక్తుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.భక్తులతో యాదగిరిగుట్ట కిటకిట లాడింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీనితో ఆలయ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. వేసవి సెలవులు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా వచ్చినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో కొండ కింద ఉన్న ఆధ్యాత్మిక వాడలోని రహదారులు, వాహనాలు నిలిపే ప్రదేశాలు, వ్రత మండపం, పవిత్ర పుష్కరిణి ప్రాంతం, ఇతర విశ్రాంతి మండపాలు భక్తులతో నిండిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని, కొండపైకి వాహనాలను పరిస్థితిని బట్టి, క్రమపద్ధతిలో అనుమతిస్తున్నారు. స్వామివారి ధర్మ దర్శనం కోసం భక్తులు దాదాపు మూడు గంటల పాటు వేచి ఉండాల్సి వస్తుండగా, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. ఆలయానికి చేరుకున్న భక్తులు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

# ఘనంగా సత్యసాయి టీడీపీ మహానాడు

- పసుపుమయంగా మారిన జిల్లా టీడీపీ మహానాడు
- కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట
- టిడిపి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కాపాడుకుంటాం
- వైసిపి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
- తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగా ఈ మహానాడు
- హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన పెద్ద కమ్మవా పల్లి రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**సత్యసాయి పుట్టపర్తి** సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తిలో నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి టీడీపీ మహానాడు పసుపు మయంగా మారింది. ముందుగా టీడీపీ నాయకులు టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం కప్పలబండ వద్ద నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా, ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి ,రాప్తాడు , మడక శిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకట ప్రసాద్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ ,టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని భావించి పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఎపిని ముందుకు పోతున్న సిఎం చంద్రబాబు గారికి, కార్యకర్తల సంక్షేమం కనీసం అహర్నిశలు కృషి చేస్తున్నా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ,పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు గారు చిన్నవయస్సులోనే నాపై ఎంతో బరువు బాధ్యతలు కలిగిన పుట్టపర్తి ఎమ్మెల్యే పదవిని అప్పగించి ఇంతమంది టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. ఆయన మంచి తనం తో 30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవను గుర్తించి పుట్టపర్తి ఎమ్మెల్యే గా తనను గెలిపించారని అందుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కలచివేసిన తరవాత అక్కడి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం కుప్ప కూల్చిందని పేర్కొన్నారు. చివరకు అమరావతి రాజధాని మూడుముక్కలు చేశారని గుర్తు చేశారు. దాంతో మొన్న ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. టిడిపి 163 సీట్లతో అధికారంలోకి రావడం 12500 కోట్లతో పోలవరం నిర్మాణం 15000 కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఏపీని బంగారు రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతితోపాటు తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందిన అవకాశం ఉందన్నారు. అయితే గత వైసిపి పాలనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలకు అండగా నిలుస్తామని ఆ కేసులన్నీ ప్రభుత్వం ద్వారా ఎత్తేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , యోగలం పాదయాత్రతో యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. కోటి మందికిపైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు.

టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వం తో రూ . 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితే ప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అభివృద్ధి అంటే టిడిపి , టిడిపి అంటే అభివృద్ధి అని నిరూపించి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని అన్నారు. అప్పటి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై కక్ష్య సాదింపుల చర్య తో అక్రమ కేసుల్లో ఇరికించి 53 రోజులపాటు జైల్లో పెట్టిన పాపానికి నేడు వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని అన్నారు. కార్యకర్తల త్యాగ ఫలితమే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.

# పాపం .జీవనరెడ్డికి కష్టాలు

**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుతం?ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది. నాడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీపెద్దలు ఫోన్ చేసి మరీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ నచ్చచెప్పారు. తనకు కేబినెట్ లో స్థానం లభిస్తుందని భావించినా పార్టీ హైకమాండ్ కానీ, ఇక్కడ నేతలు కానీ పట్టించుకోక పోవడం జీవన్ రెడ్డిని మనస్తాపానికి గురి చేసినట్లయింది. పార్టీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అదే సమయంలో జగిత్యాలలోనే ఉంటూ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనపడుతుంది.. బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటూ తేల్చుకోవడానికి జీవన్ రెడ్డి సిద్ధమయ్యారని కనిపిస్తుంది. ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి జీవన్ రెడ్డి కొన్ని వినతి పత్రాలు ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని తీసుకున్న పొంగులేటి జీవన్ రెడ్డిని ఆలింగనం చేసుకునేందుకు ప్రయత్నించగా జీవన్ రెడ్డి సున్నితంగా తప్పుకున్నారు. “ఇది మీ ప్రభుత్వం అని, మీరు పాలించుకోండి” అంటూ జీవన్ రెడ్డి అక్కడి నుంచి కామ్ గా వెళ్లిపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది

### షాద్ నగర్ రైల్వే ఆర్ఓబి వంతెనకు

# 184 కోట్లు మంజూరు

ఆర్ఓబి నిర్మాణానికి ప్రభుత్వం 184 కోట్ల రూపాయలను కేటాయించిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేసిన కాలనీవాసులు.వాయిస్ ఓవర్.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే గేటు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కు సన్మానం చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైల్వే గేటు ద్వారా ఇబ్బందులు పడుతున్న సుమారు 25 గ్రామాల ప్రజలకు ఈ పై ఓవర్ నిర్మాణం వల్ల సౌలభ్యం చేకూరుతుందన్నారు. వంతెన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నిర్మాణంలో భాగంగా ఆస్తులు కోల్పోతున్న ప్రజలకు 35 కోట్ల రూపాయలను నష్టపరిహారంగా కేటాయించామన్నారు.

## మూడేళ్ల బాలిక పై అత్యాచారం, హత్య ఘటన

**- జిల్లా ఎస్పీ జీవి అశోక్ కుమార్ సీరియస్**

**బ్రహ్మంగారిమఠం (మైదుకూరు)** అభము శుభము తెలియని ఓ చిన్నారి మూడేళ్ల బాలికపై ఓ అభాగ్యుడు అత్యాచారం చేసి ఆ తర్వాత హత్య చేసిన ఘటనపై కడప జిల్లా ఎస్పీ జి.వి అశోక్ కుమార్ సీరియస్ అయ్యారు శనివారం ఉదయం జమ్మలమడుగు పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ని సందర్శించి నిందితుడిని అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని బాధిత తల్లి దండ్రులకు జిల్లా ఎస్పీ ఇ జి అశోక కుమార్ భరోసా కల్పించారు. అనంతరం తలమంచి పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కంబాల దిన్నె గ్రామంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు పురోగతి పై దర్యాప్తు అధికారి, జమ్మలమడుగు డి.ఎస్పీ వెంకటేశ్వర రావు ను వివరాలు ఎస్పీ అడిగి తెలుసు కున్నారు మహిళలు, చిన్నారుల పై అఘాయిత్యాల కు పాల్పడేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరిక చేశారు. జిల్లా ఎస్పీ వెంట జమ్మలమడుగు డి.ఎస్పీ వెంకటేశ్వర రావు, జమ్మలమడుగు రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి, అర్బన్ సి.ఐ లింగప్ప, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ముగ్గురు మృతి

**విజయవాడ** నారా చంద్రబాబు నాయుడు కాలనీ శనివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ముగ్గురు చనిపోయారు. మృతులు సలాది ప్రసాదు, తరవలి ముత్యావల్లి,సలాది వెంకట హేమ వాణి. స్థానికులు చెప్పిన సమాచారం ప్రకారం అతను లారీ డ్రైవర్- అతని చెల్లెలు కూడా ఈ ప్రమాదంలో మరణించింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ గారు ఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు . మారు 09:00 గంటల సమయంలో జరిగిందని స్థానికుల సమాచారం.

## సినిమాల బంద్ పై విచారణ చేయండి

**అమరావతి** జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే విషయంపై విచారణ చేపట్టాలని, ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దిశానిర్దేశం చేసారు. హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలు వచ్చాయి.ఈ క్రమంలో సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ తో మాట్లాడారు.ఈ పరిణామంతోపాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక కార్టెల్ గా ఏర్పడి అవాంఛనీయ నిర్ణయాలు తీసుకోవడం గురించీ విచారణ చేయాలని దుర్గేష్ స్పష్టం చేశారు. సినిమా హాల్స్ మూసివేత మూలంగా ఎన్ని సినిమాలు ప్రభావితం అవుతాయి, ఎంత ట్యాక్స్ రెవెన్యూకి విఘాతం కలుగుతుంది అనే కోణంలోనూ వివరాలు సేకరించబోతున్నారు

### నేడు అంతర్జాతీయ

# తప్పిపోయిన పిల్లల దినోత్సవం

అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1979, మే 25న న్యూయార్క్ లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ ఛేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. అంతేకాదు దేశవ్యాప్తంగా అనేకమంది ప్రజలు కోపంతో రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తంచేస్తూ, ర్యాలీలు తీశారు. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్థంగా అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

1998లో యునైటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభాపేక్షలేని సంస్థ ఇది.అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారీకా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుథియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, తైవాన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## చిత్తూరు వాసి తిరుపతిలో కిడ్నాప్



**తిరుపతి** చిత్తూరు వాసి సత్యనారాయణ కిడ్నాప్ కు గురయ్యాడు. ఎస్ వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ రూములో బంధించి చితకబాదారు. బాధితుడు పూతలపట్టు మండలం, వావిళతోపు పంచాయితీ, ఈడిగపల్లి కి చెందిన సత్యనారాయణ. చిత్తూరు టు డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. డ్రైవర్ కుమారుడు సాగర్ బెంగళూరులోని జెపి నగర్ లో వ్యాపారవేత్త విజయ శేఖర్ వద్ద ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీలు సాగర్ మోసం చేసి పారిపోయాడని వెతుకుదాం రా అంటూ రూమ్ కు పిలిచాడు. విజయ శేఖర్ తో పాటు అతడి అన్న రాందాసు, ఓలేటి నాని, మరి కొంతమంది కలిసి గన్ తో బెదిరించి , తలకు గుడ్డ కట్టి చావబాదినట్లు బాధితుడు చెబుతున్నాడు. సత్యనారాయణ వద్ద15 చెక్ లపై సంతకాలు తీసుకున్నారు కిడ్నాపర్లు. బాధితుడు ఇంటి వద్దకు చేరుకుని అతడి ఇంటిలో ఉన్న దస్తావేజులు అపహరించారు. కిడ్నాపర్ల నుండి తప్పించుకుని 100 కు కాల్ చేసి ఇంటి వద్దకు చేరుకున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రికి చేరుకుని చికిత్స తీసుకున్నాడు. కిడ్నాప్ జరిగిన ప్రాంతం ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కావడంతో ఫిర్యాదు చేసాడు.

## రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి

**అన్నమయ్య** ముదివేడు వద్ద గుర్తు తెలియని వాహణం ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందాడు. శుక్రవారం అర్థ రాత్రి కురబలకోట మండలం లో జరిగిన ఘటనపై ఎస్ఐ దిలీప్ కుమార్ కథనం.. పెద్దమండ్యం మండలం, ముసలికుంట గ్రామం, గోనుపోతుల పల్లెకు చెందిన సిద్ధమల్ నాయుని కొడుకు శేషప్ప (32) కువైట్ నుండి వారం క్రితం స్వగ్రామం వచ్చాడు. భార్య అపర్ణ తో కలసి నిన్నటి దినం మదనపల్లెలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో అత్తకు ఆపరేషన్ చేయించాడు. రాత్రి బైక్ లో ఇంటికి వెళుతుండగా, మార్గ మధ్యంలోని టోల్ ప్లాజా సమీపంలో గుర్తు తెలియని వాహణం ఢీకొని అక్కడి కక్కడే శేషప్ప మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉంది..

## కళ్ళల్లో కారం చల్లి కారు డ్రైవర్‌పై దాడి

**- అర్ధరాత్రి గుర్రంకొండ మండలంలో ఘటన**

**- బాదితుడు ఎల్లుట్ల సర్పంచి లలిత భర్త మురళి కారు డ్రైవర్ గా సమాచారం**

**అన్నమయ్య** గుర్రంకొండ మండలంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సర్పంచి భర్త కారు డ్రైవర్ కళ్ళల్లో కారం చల్లి దాడికి పాల్పడటం శనివారం ఉదయం వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపుతోన్న ఘటనపై వివరాలు.. మండలంలోని ఎల్లుట్లకి చెందిన సర్పంచి లలిత భర్త మురళి కారును గుర్రంకొండకు తీసుకు రమ్మని డ్రైవర్ కు ఫోన్ చేశాడు. పెద్దమండెం రోడ్డు, మావిళ్ళవారిపల్లె సమీపాన ఉన్న ఘాట్ వద్దకు కారు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి డ్రైవర్ కళ్లల్లో కారం చల్లారు. ఆ సమయంలో కారులో మురళి లేక పోవడంతో డ్రైవర్ పై దాడి చేసినట్లు తెలుస్తోంది. మురళి కారులో ఉండి ఉంటే జరగరానిది ఏదైనా జరిగేదని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు ఆర్థిక లావా దేవీలా..? లేక పాత కక్షలా..? అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## పోలవరంలో అక్రమ ఇసుక రవాణా

**పోలవరం** తూర్పుగోదావరి జిల్లా హుక్కుంపేట గ్రామ పరిసర ప్రాంతాల నుంచి ఏలూరు జిల్లా పోలవరం ఇటుక బట్టీలకు మట్టిని పది చక్రాల లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. పర్మిషన్ లేని ఈ రవాణాపై సమాచారం అందిన పోలవరం విఆర్ఓలు, తక్షణమే స్పందించి మార్గమధ్యంలో లారీలను ఆపి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో లారీలకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లెటర్‌లు లేదా చట్టపరమైన కాగితాలు లేవని గుర్తించడంతో, విఆర్ఓలు పోలవరం పోలీసుల సహకారంతో లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు చర్యలు ప్రారంభించారు. అయితే ఈ సమయంలో లారీలకు సంబంధించిన ఓ వ్యక్తి పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో కాసేపు ఘర్షణ చోటుచేసుకుంది. తరువాత పరిస్థితిని నియంత్రించిన పోలీసులు, సంబంధిత లారీలను పోలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేపట్టి, చట్టవిరుద్ధంగా మట్టి రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### బెంజ్ సర్కిల్ సమీపంలో

## అగ్ని ప్రమాదం... ముగ్గురి మృతి

**విజయవాడ** నగరంలోని బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి.

ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఒకరి పేరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు సేకరిస్తున్నారు. అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.

### వింజమూరులో

# రెండు ఇళ్లలో దొంగతనాలు

**నెల్లూరు** ఉదయగిరి వింజమూరులోని గాయిత్రి నగర్ లోని చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలో మరియు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయుని ఇంటిలో ఒకే రోజు వరుస దొంగతనాలు జరిగాయి.కలిగిరి సిఐ వెంకట రమణ సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంకటేశ్వర్లు ఇంటిలో దేవుని గదిలో ఉన్న 30 సవర్ల బంగారం 13 వేల రూపాయల నగదు దొంగతనానికి గురి అయినట్లు ఆయన తెలియజేసేరు. అలాగే మద్దూరి చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలో దేవుని దగ్గర ఉన్న దీపారాధన కు సంబంధించిన వెండి వస్తువులను దొంగిలించారు. సుమారు పదివేల రూపాయలు విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న సాయంత్రం జొన్నవాడ క్షేత్రానికి వెళ్లి తిరిగి ఉదయం ఇంటికి వచ్చిన సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టినట్టు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. సిఐ పరిశీలించి క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించి తొందరలోనే దొంగల్ని పట్టుకుంటామన్నారు

## ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి

**- పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనులపై మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్**

నిర్వహించారు. ప్రాజెక్టు పనులను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేందుకు అదనపు మిషనరీ, సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

విజయవాడ క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్ ల సీఈ, ఎస్ఈ, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షంతో వేగంగా జరుగుతున్న పనులకు ఆటంకం కలిగిస్తోందని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంత్రి తెలిపారు.

### దేశీయ జల మార్గాలు

# జల రవాణాకు అనుకూలం

- జల రవాణా రోడ్డు, రైల్ రవాణా కంటే ఖర్చు తక్కువ
- పోర్టుల అనుసంధానంతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- దేశ ఆర్థిక వ్యవస్థలో జల రవాణా కీలక పాత్ర వహిస్తుంది
- జల రవాణాలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి
- డాక్టర్. జెడ్. శివప్రసాద్, చైర్మన్, ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ



రాష్ట్రంలో జల మార్గాల అనుసంధానంతో జల రవాణా సులభతరం అవుతుందని అందుకు నా వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ జల మార్గముల ప్రాధికార సంస్థ చైర్మన్ గా డాక్టర్ జెడ్. శివప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో సంస్థ కార్యాలయంలో సంస్థ సీఈవో జీవీ. రాఘవరావు సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజనరీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాకు మార్గదర్శి ఐటీ, విద్యా శాఖ ల మంత్రి నారా లోకేష్ లు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇవ్వటం సంతోషంగా ఉందని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జల రవాణా లాంటి మంచి ప్రాజెక్టు బాధ్యతలను నాకు ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. నా శక్తి వంచన లేకుండా ఇందుకు పనిచేస్తానన్నారు. తక్కువ ఖర్చుతో దేశీయ జల మార్గం ద్వారా రవాణా, కార్గో చాలా సులభతరం అవతుందన్నారు. జల మార్గంతో రవాణా చేయడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.(రాష్ట్రంలో 960 కి.మీ ల పొడవు గల సముద్ర తీర ప్రాంతం ఉందని జల రవాణాకు ఇది ఎంతో అనుకూలమన్నారు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అనుసంధానంతో జల రవాణా కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. దీనివల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. సాగరమాల ప్రాజెక్టుకు అనుసంధానం చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. పాశ్చాత్య దేశాలు జల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాయన్నారు. జల రవాణాలో ఉన్న ఇబ్బందులను తొలగించి సంస్థను పురోభివృద్ధిలో పయనించేలా కృషి చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రోత్సాహంతో సంస్థను ముందుకు తీసుకెళ్లతామన్నారు. పోర్టు లు అనుసంధానం ద్వారా మరిన్ని ఉద్యోగాలు యువత కు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీని పై దృష్టి పెట్టటం సంతోషంగా ఉందన్నారు. జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి నావంతు సహకారం అందిస్తానన్నారు.. జల రవాణాలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని డాక్టర్. జెడ్. శివప్రసాద్ తెలియజేశారు..

### డ్రోన్లు, యాప్‌ల ద్వారా

# దోమల వ్యాప్తిని అరికట్టాలి




**మంగళగిరి** రానున్న వర్షాకాలంలో డ్రోన్లు, యాప్ ల ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టాలి. వివిధ శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధుల్ని సమర్థవంతంగా నియంత్రించాలి. పైనుంచి కింది స్థాయి అధికారులు ప్రోయాక్టివ్గా వ్యవహరించాలి. అలసత్వాన్ని సహించమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కోవిడ్ పై ఆందోళన అనవసరం- జాగ్రత్త అవసరం,. ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం చేయాలి. వ్యాధులపై సమిష్టి పోరాటం అవసరం. రియాక్టివ్ గా కాదు...ప్రొయాక్టివ్ గా ఉండాలి. గత ప్రభుత్వ హయాంలోలాగ కేసుల వివరాల్ని తక్కువ చేసి చూపొద్దని అన్నారు. వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సత్యకుమార్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

## సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నాం ? ఎమ్మెల్యే బొండా ఉమ



**విజయవాడ** సెంట్రల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం అంతిమయాత్ర భవన ఆధునీకరణ, కాంపౌడ్ వాల్, సెక్యూరిటీ గది పనులకు ఈరోజు ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ గతంలో 2014 నుండి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తాను నిర్మించిన అంతిమయాత్ర భవన ఆధునీకరణ పనులు చేపట్టి, అంతిమయాత్ర భవనాన్ని కుల మతాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణం చేయించినట్లు తెలిపారు.గడచిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో అంతిమయాత్ర భవనం నిర్వహణం సరిగా లేక భవనం పాడైపోయిందని, భవనం చుట్టూ ఉన్న ప్రాంగణం ముళ్లపొదలతో నిండిపోయి, పిచ్చి మొక్కలతో అశుభ్రంగా ఉండేదని అన్నారు.మరలా 2024 లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వంతో, అధికారులతో మాట్లాడి అంతిమయాత్ర భవన ఆధునికరణకు 40 లక్షల రూపాయలు మంజూరు చేయించి భవనానికి నూతన రంగులు, చుట్టూరు ప్రహరీ గోడ, సెక్యూరిటీ గది ఏర్పాటుచేసి 24 గంటలు అవసరమైన వారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,అంతిమయాత్ర భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటుగా, ఆవరణ అంతా టైల్స్ ఏర్పాటు చేయిస్తామని, నాలుగు ఫ్రీజర్లను ప్రభుత్వ పరంగానే అందుబాటులో ఉంచుతామని, అవసరం ఉన్న ప్రజలంతా అంతిమయాత్ర భవనాన్ని కులమతాలకు అతీతంగా ఉపయోగించుకోవచ్చు. అద్దె ఇంట్లో ఉంటున్న వారికి కుల మతాలక అతీతంగా ఆఖరి మజిలీ ప్రశాంతంగా సాగాలని మంచి ఉద్దేశంతో అంతిమయాత్ర భవనాన్ని ఏర్పాటు చేసి, వసతుల కల్పనపై తాను ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు బొండా ఉమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాలం కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పొట్లూరి కృష్ణ ప్రసాద్, బడేటి ధర్మారావు,చిలువేరుశ్రీనివాస్,చందలూరి నాగయ్య, జొన్నలగడ్డ సాయి, యాబా జీ మహేష్, ఎర్రబెల్లి శ్రీనివాసరావు, తంగిరాల ధనలక్ష్మి, వీరు బోట్ల అరుణ,చలం, సోమన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

- ఇచ్చిన హామీ మేరకు మంజూరు పట్టాలు ఇస్తున్నాం
- కోనరావుపేట మండల అభివృద్ధికి కృషి
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా రూ.లక్ష రుణం మంజూరు
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



వేములవాడ,(ప్రశ్న న్యూస్) పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం కోనరావుపేటలో రెండో విడత క్రింద 561 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు విప్, జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు.వేములవాడ నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం,ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని లబ్ది పొందాలని పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలంలోని బ్రిడ్జీలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని తెలిపారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, కోనరావుపేట మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

### ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండి

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు.ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.

నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, పిడి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై పెట్రోల్ బంక్ సిబ్బంది దాడి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) కారులో గ్యాస్ నింపారా లేదా అని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తిపై పెట్రోల్ బంక్ సిబ్బందితోపాటు వారి స్నేహితుడు దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దూలపల్లికి చెందిన రమేష్ (28) క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.కాగా బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కండ్లకోయ ఆక్సిజన్ పార్క్ ఎదురుగా ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంకులో గ్యాస్ నింపించుకోవడానికి వచ్చాడు.కాగా తొందరపాటులో రూ.510తో గ్యాస్ నింపినది లేనిది చూసుకోకుండా అక్కడినుండి వెళ్ళిపోయాడు.కొద్ది దూరం వెళ్ళిన తర్వాత అనుమానం వచ్చి తిరిగి పెట్రోల్ బంక్ సిబ్బంది శివను గ్యాస్ కొట్టారా లేదా అని ప్రశ్నించాడు.దీంతో గ్యాస్ కొట్టామని ఆగ్రహం వ్యక్తంచేస్తూ శివతోపాటు వారి స్నేహితుడు బొదరి మణికంఠలు క్యాబ్ డ్రైవర్ రమేష్ పై దాడి చేశారు.కాగా ఇదే విషయమై బాధితుడు రమేష్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## బాధిత కుటుంబానికి భీమా చెక్ ను అందజేసిన:జెఎంఆర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)భారతీయ రాష్ట్రీయ సమితి గతంలో కార్యకర్తల సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈనేపథ్యంలో పార్టీ కార్యకర్తలకు అనివార్య కారణాల వల్ల ఏమైనా సంఘటన చోటు చేసుకుంటే వారి కోసం రెండు లక్షల"భీమా"ను కూడా చేసిన విషయం విదితమే! సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోయిన్ పల్లి చిన్న తొకట్టకు చెందిన భారతీయ రాష్ట్రీయ సమితి పార్టీకి చెందిన సిన్సియర్ కార్యకర్త కడెం పావని ఈ మధ్యనే చనిపోయింది.విషయం తెలుసుకున్న స్థానిక కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లారు.పార్టీ పెద్దలు కడెం పావనికి రెండు లక్షల "భీమా"చెక్ విడుదల చేశారు.దాన్ని కిర్తీ:శేషులు పావని భర్త కడెం శంకర్, తనయుడుకి 2 లక్షల చెక్ ను జెఎంఆర్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ కార్యకర్తకు ఎం జరిగినా పార్టీ ముందుంటుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు వారి కోసం అందరం ముందు ఉంటామని ఆయన మరోసారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు మీనా భాస్కర్,కే.శంకర్, కే.సాయి కిరణ్, కే.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నరకపు వరివేసిన వారికీ ప్రభుత్వ సబ్సిడీ పొందండి

**-యూనివర్సిటీ శాస్త్రవేత్తల సూచనలు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) సన్న రకపు వరి వేసిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహాలను అందిస్తుందని, ముఖ్యంగా సన్న రకపు వరి వేసిన వారికి ప్రభుత్వం బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ సైంటిస్టులు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మేడ్చల్ మండలం కండ్లకోయ బండ మాదారం, ఎల్లంపేట, ఘనపూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ వసంత, డాక్టర్ పుష్పవల్లి,, డాక్టర్ స్వర్ణలత డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి అర్చన, ఏ ఈ ఓ లు సుమిత, తేజస్విని లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. అవసరం మెరకు రసాయనాలను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. రైతులు కొన్న దానికి రసీదులు పొందాలన్నారు.

## ప్రజా దర్బార్ కు విశేష స్పందన బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం శ్రీకాళహస్తిలోని పంచాయతీరాజ్ అతిథి గృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా, ఎమ్మెల్యే వాటిని సత్వరమే పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఉన్న కొంతమంది ప్రభుత్వ అధికారులచే కొన్ని రెవెన్యూ సమస్యలు ఏర్పడ్డాయని, వాటిని నేటి పరిష్కరించే విధంగా తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు న్యాయం జరిగే విధంగా చేయడమే తమ కూటమి ప్రభుత్వంయొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు, గత ప్రభుత్వంలో రెవెన్యూ సమస్యలను సృష్టించిన రెవిన్యూ సిబ్బందిని ప్రభుత్వం వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకుంటే ,మరో అధికారి తప్పు చేయకుండా ఉంటారని ,గత ప్రభుత్వంలో తప్పు చేసిన అధికారులను కొనసాగిస్తే కూటమిప్రభుత్వానికి అపవాదులు వస్తాయని, కాబట్టి వెంటనే గత ప్రభుత్వంలో రెవెన్యూ సమస్యలు సృష్టించిన అధికారులపై చర్యలు చేపట్టాల్సిందిగా ఆయన సంబంధిత అధికారులను, ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడును ఆయన కోరారు.

## వేములవాడ రాజన్న సేవలో ప్రముఖులు




వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామివారిని శనివారం ముగ్గురు ప్రముఖులు దర్శించుకున్నారు.

### కుటుంబ సమేతంగా కరీంనగర్ ఏసిపి వెంకటస్వామి

గతంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన, ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) వెంకటస్వామి తన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### సినీ నటులు బాలఆదిత్య, కౌశిక్



కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవీ హీరో బాలఆదిత్య,యాక్టర్ కౌశిక్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ ట్రైబ్స్ స్టేట్ అడ్వైసరీ కౌన్సిల్ మెంబర్ గా సుబ్బయ్య



శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ గిరిజన అడ్వైసర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యం.సుబ్బయ్యను ఏపీ ప్రభుత్వం నియమించడంతో, నేడు ఆయనకు ఈ జీవోను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి సుబ్బయ్యను ఘనంగా సత్కరించి అభినందించారు, గిరిజనుల సంక్షేమానికి , ప్రభుత్వం నుంచి గిరిజలకు వస్తున్న పథకాలను వారికి అందే విధంగా అధికారులతో కలిసి గిరిజనులకు సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు, నియోజకవర్గంలోని గిరిజన కళాశాలలను మరియు గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబ్స్ స్టేట్ అడ్వైసర్ కౌన్సిల్ మెంబర్ యం.సుబ్బయ్య మాట్లాడుతూ.. తనకు నేడు ఆంధ్రప్రదేశ్ ట్రైబ్స్ అడ్వైసరీ కౌన్సిల్ మెంబర్ నియమించినందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజనుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ,రాష్ట్రంలో ఉన్న గిరిజనుల పరిస్థితులను వారి కష్టాలను, వారికి కావాల్సిన సౌకర్యాలను ,సేకరించి వాటిని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, గిరిజనులకు ప్రభుత్వం మరింత సహాయ సహకారలను అందించేవిధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

## మావోయిస్టులపై కేంద్ర క్రూర వైఖరి మానుకోవాలి

- శాంతి చర్చల కోసం కేంద్రం ముందుకు రావాలి
- మావోయిస్టుల ఎన్ కౌంటర్ పై సీపీఎం పార్టీ తీవ్ర ఖండన
- సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు: టి. స్కైలాబ్ బాబు




వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు, అందులో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణించడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండించింది.కేంద్రం మావోయిస్టులపై హింసాత్మక వైఖరిని విరమించి చర్చలకు రావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల బి.వై.నగర్‌లోని అమృత్ లాల్ శుక్లా భవన్‌లో సీపీఎం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టి. స్కైలాబ్ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మావోయిస్టుల తరఫున చర్చల కోసం వచ్చిన విన్నపాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం,శాంతి మార్గాన్ని వదిలేసి హింసను ఆసరాగా చేసుకోవడం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలకు సమానమైన చర్యలుగా భావించాలి," అని ఆయన ఆరోపించారు. కేంద్ర హోం మంత్రి, ఛత్తీస్‌గఢ్ సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, అవి ఫాసిస్టు ధోరణులను సూచిస్తున్నాయని విమర్శించారు."మావోయిస్టుల సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ, వారు చర్చల కోసం చూపిన ఆసక్తిని ప్రభుత్వం గుర్తించి పారామిలిటరీ దళాల కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలి," అని స్కైలాబ్ బాబు తెలిపారు. పలు రాజకీయ పార్టీలు, పౌర సమాజం కూడా శాంతి చర్చల అవసరాన్ని నివేదిస్తూ రావాలని కోరుతున్నాయని గుర్తు చేశారు.అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాస లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి," అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి,కార్య వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత్ అశోక్, అన్నల్ దాస్ గణేష్, సూరం పద్మ, గురజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్, శ్రీరాముల రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ శ్రీనివాస్



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తి పానగల్ దర్గా హజరత్ జూమ్లేష పీర్ దర్గా దర్శనార్థం విచ్చేసిన తిరుపతి జిల్లా రెడ్ శాండిల్ యాంటీ స్మాక్లింగ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ శ్రీనివాస్ దర్గాలో ప్రత్యేక ఫాతిహా అనంతరం స్వామివారికి చాదర్ సమర్పించినారు ఎస్పీ మాట్లాడుతూ ఈ దర్గా మత సమరసానికి ప్రత్యేకగా ఉంది అంటూ చాలా ప్రశాంతమైన వాతావరణం మనసు చాలా ప్రశాంతంగా ఉందని అ తెలిపినారు దర్గా దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందించిన దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ దర్గా యొక్క విశిష్టత తెలిపినారు ఈ కార్యక్రమంలో దర్గా ఉరుసు కమిటీ అధ్యక్షులు వి నాగేశ్వరరావు సభ్యులు మొహమ్మద్ అన్సర్ దర్గా మస్జిద్ ఇమామ్ మౌలానా సాజిదులు ఖాదిరి యాకూబ్ రహీం ఖాన్ భావజాన్ తదితరులు పాల్గొన్నారు.

## జెనీలియాకి తృటిలో తప్పిన పెను ప్రమాదం



బొమ్మరిల్లు బ్యూటీ జెనీలియా తెలుగు ప్రేక్షకులకి చాలా సుపరిచితం. తెలుగు, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం జెనీలియా వయసు 37 సంవత్సరాలు కాగా, ఇప్పటికీ ఆమె యంగ్ లుక్‌లోనే కనిపిస్తుంటుంది.. ఆమె ఫిట్నెస్ పట్ల ఎంతో ఆసక్తిని కలిగి ఉంది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం.. కొవ్వు తక్కువగా ఉండి, పోషకాలతో నిండిన ఆహారం తీసుకుంటూ ఉంటుందట జెనీలియా. ఈ అమ్ముడు బొమ్మరిల్లు చిత్రంలో తన నటనతో తెలుగు ప్రేక్షకుల మనసులు కొల్లగొట్టింది. ఇప్పుడు సినిమాలు పెద్దగా చేయడం లేదు కాని సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సందడి చేస్తూనే ఉంది. అయితే తాజాగా జెనీలియా పెద్ద ప్రమాదం నుండి తప్పించుకుంది. జెనీలియా..రితేష్ దేశ్‌ముఖ్‌ని ప్రేమ వివాహం చేసుకోగా, ఆ జంటకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జెనీలియా తన ఇద్దరు కొడుకులతో అప్పుడప్పుడు సరదాగా షికార్లకి వెళుతుంటుంది. అయితే తాజాగా జెనీలియా తన కుమారులతో బయటకి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లడానికి కారు ఎక్కుతుంది. ఆ సమయంలో డ్రైవర్ తొందరపాటుతో కాస్త ముందుకు పోనిచ్చాడు. లోపల ఉన్నవారు అరవడంతో కారుని ఆపేశారు. అయితే కారు వేగంగా వెళ్లి ఉంటే జెనీలియాకి పెను ప్రమాదమే జరిగి ఉండేది. కారు కింద పడి గాయలు అయ్యేవి అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆమెకి పలువురు జాగ్రత్తలు చెబుతున్నారు. జెనీలియా హీరోయిన్‌గా మంచి ఫామ్‌లో ఉన్నప్పుడే రితేష్ ని వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత మళ్లీ ప్రధాన పాత్రలలో సినిమాలు చేయలేదు కాని సపోర్టింగ్ రోల్స్‌లో అడపాదడపా కనిపిస్తూ అలరిస్తూ ఉంటుంది. 2020లో వచ్చిన ఇట్స్ మై లైఫ్ అనే హిందీ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలెట్టిన ఈ భామ 2022లో మజిలీ సినిమా రీమేక్ ' వేద్'లో నటించింది. తెలుగులో కూడా ఓ సినిమా చేసింది. ప్రస్తుతం జెనీలియా నటిగానే కాకుండా ప్రొడక్షన్ పనులు కూడా చూసుకుంటుంది.

### రీరిలీజ్‌లో రికార్డులు

## క్రియేట్ చేస్తున్న ఖలేజా ..

### మహేషా, మజాకానా మరి..!

సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన ఖలేజా చిత్రం 2010లో విడుదలై కమర్షియల్‌గా హిట్ కాలేకపోయింది. అయితే ఈ మూవీ ఒక కల్ట్ క్లాసిక్ గా మారింది అని చెప్పవచ్చు. థియేటర్‌లో హిట్ కాకపోయిన ఈ చిత్రం టీవీలో వస్తే మాత్రం మంచి టీఆర్పీని సంపాదించుకుంది. ఎప్పుడు రిలీజ్ అయిన కూడా ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ దక్కించుకుంది. ఇక ఈ మూవీని మే 30న 4కే రీరిలీజ్‌లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

హైదరాబాద్ సిటీలో ఈ రీ రిలీజ్‌కి సంబంధించిన క్రేజ్ ఊహించిన దానికన్నా ఎక్కువగా కనిపిస్తుంది.ఈ మూవీ బుకింగ్స్ కొన్ని గంటల కిందట ఓపెన్ కాగా, ఈ చిత్రం ఇప్పటివరకు వచ్చిన తెలుగు రీ రిలీజ్ సినిమాల బుకింగ్స్ బ్రేక్ చేసింది. హైదరాబాద్ నగరంలో ఇప్పటివరకు విడుదలైన అన్ని రీ రిలీజ్ సినిమాల్లో ఖలేజా 4ఖ అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించింది. రిలీజ్‌కి మరో మూడు రోజుల సమయం ఉన్నా కూడా ఈ మూవీ సిటీలో రూ.1 కోటి గ్రాస్‌ను దాటి పోయింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ కలెక్షన్స్ రిలీజ్ నాటికి మరింత పెరిగే అవకాశం ఉంది . ఇప్పటివరకు హైదరాబాద్‌లో 2025లో రీ రిలీజ్ అయిన సినిమాల్లో టాప్-5 అడ్వాన్స్ బుకింగ్స్ గ్రాస్ లిస్ట్ పరిశీలిస్తే.. మొదటి స్థానంలో ఖలేజా - రూ.1 కోటి తో ఉండగా రెండో స్థానంలో ఆర్య 2 - రూ.88 లక్షలు ఉంది. మూడో స్థానంలో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (గ్రామీణ) 4ఖ - రూ.70 లక్షలు , నాలుగో స్థానంలో సలార్ - రూ.65 లక్షలు ,ఐదో స్థానంలో వర్షం 4ఖ - రూ.47 లక్షలుగా ఉంది. ఈ లిస్ట్‌లో ఖలేజా టాప్‌లో నిలవడంతో ఈ సినిమా విడుదల రోజు మరిన్ని రికార్డులు క్రియేట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. సెకండ్ హ్యాండ్ జనరేషన్ ఖలేజాను థియేటర్లో చూడాలనుకుంటే మాత్రం మూవీకి భారీ కలెక్షన్స్ రావడం ఖాయం. త్రివిక్రమ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అనుష్క కథానాయికగా నటించింది. సునీల్, ఆలీ తమ కామెడీతో ప్రేక్షకులని ఎంతగానో అలరించారు.





## మైసూరు శాండల్ బ్రాండ్ వివాదం

### - తమన్నా నియామకంపై కన్నడ ప్రజల మండిపాటు

మైసూరు శాండల్ సబ్బులు, శ్రీ గంధం ఉత్పత్తులకు నటి తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కర్ణాటకలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. తమన్నాకు కన్నడ భాష తెలియదని, కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన లేని వ్యక్తిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం సరికాదని ప్రజలు, ప్రజాప్రతినిధులు, కన్నడ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మైసూరు పార్లమెంట్ సభ్యుడు కృష్ణదత్త ఒడయార్ ఈ నియామకంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

తమ పూర్వీకుడు కృష్ణరాజు ఒడయార్ 1916లో స్థాపించిన చారిత్రక మైసూరు కంపెనీకి పరభాష నటులను అంబాసిడర్‌గా నియమించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇది రాష్ట్ర గుర్తింపును, సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవపరచడమేనని ఆయన ఆరోపించారు.మరోవైపు తమన్నాకు బ్రాండ్ అంబాసిడర్‌గా రూ. 6.2 కోట్లు చెల్లించడంపైనా కర్ణాటక ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ భాష రాని, కర్ణాటక సంస్కృతి తెలియని వారికి ఇంత పెద్ద మొత్తాన్ని చెల్లించడంపై ప్రశ్నలు సంధిస్తున్నారు. రాష్ట్రంలో ఎందరో సమర్థులైన కన్నడ నటీనటులు ఉండగా, వేరే భాష నటిని ఎందుకు ఎంపిక చేశారని సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చ జరుగుతోంది. మైసూరు శాండల్ సబ్బులకు ఇప్పటికే దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందని, ఎలాంటి సెలబ్రిటీ ప్రచారం లేకుండానే రూ. 400 కోట్లకు పైగా లాభాలు ఆర్జిస్తున్న కంపెనీకి ఇంత పెద్ద మొత్తాన్ని వెచ్చించి బ్రాండ్ అంబాసిడర్‌ను నియమించాల్సిన అవసరం ఏముందని విమర్శకులు ప్రశ్నిస్తున్నారు.

### యువతరం ప్రేమకథ

## థాంక్యూ డియర్

యువ హీరో ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్ జంటగా నటించిన యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ 'థ్యాంక్యూ డియర్'. తోట శ్రీకాంత్‌కుమార్ దర్శకుడు. పప్పు బాలాజీరెడ్డి నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ లాంచింగ్ ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ ఈ ఫస్ట్‌లుక్‌ని లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు.

ఈ సినిమా తన కెరీర్‌కి చాలా కీలకమని, ప్రేక్షకులకు సినిమా తప్పక నచ్చుతుందనే నమ్మకంతో ఉన్నామని హీరో ధనుష్ రఘుముద్రి అన్నారు. హీరో ధనుష్‌కి సినిమా మంచి పేరు తెచ్చిపెడుతుందని నిర్మాత పప్పు బాలాజీరెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. యువతరం మెచ్చేలా సినిమా ఉంటుందని లైన్ ప్రొడ్యూసర్ పునీత్‌రెడ్డి తెలిపారు. రేఖా నిరోషా, వీరశంకర్, నాగ మహేశ్, రవిప్రకాష్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పి.ఎల్.కె.రెడ్డి, సంగీతం: సుభాష్ ఆనంద్.



### నా చీరకట్టు మీద

## వీణమెట్టువైతవా..



బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కథానాయకులుగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని రెండు పాటలను మేకర్స్ విడుదల చేశారు. శుక్రవారం మూడో పాటను కూడా విడుదల చేశారు. 'సై సై సై సై సై.. నా చీరకట్టు మీద వీణమెట్టువైతవా..' అంటూ సాగే ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరపరిచారు.ధనుంజయ్ సీపాన, సౌజన్య భాగవతుల కలిసి ఆలపించారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అదితి శంకర్‌లపై సాగిన డ్యూయెట్ సాంగ్ ఇది. డాన్స్ మూమెంట్స్ కొత్తగా అనిపిస్తాయి. పల్లెటూరి నేపథ్యంలో పాట సాగింది. ఆనంది, దివ్య పిట్కల్లె కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేదాంతం, సమర్పణ: డాక్టర్ జయంతిలాల్ గడ.

### 100వ సినిమా

## టైటిల్ అదేనా?



ప్రస్తుతం నాగార్జున రెండు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల 'కుబేర' కాగా, రెండోది రజనీకాంత్ 'కూలి'. ఈ రెండు సినిమాల్లోనూ ఆయన ప్రత్యేక పాత్రలే పోషిస్తుండటం విశేషం. దానికి కారణాలు లేకపోలేదు. ధనుష్ హీరోగా నటిస్తున్న 'కుబేర'లో ప్రత్యేక పాత్ర చేయడానికి కారణం శేఖర్ కమ్ముల. ఆయన టేకింగ్ అంటే నాగ్‌కి ప్రత్యేకమైన అభిమానం. అలాగే పాత్రలోని కొత్తదనం నచ్చడంతో 'కుబేర'ని నాగ్ ఓకే చేశారు. ఇందులో ఆయన మిలియనీర్‌గా కనిపించబోతున్నారు. ఓ బెగ్గర్‌కీ, ఓ కోటీశ్వరుడికీ మధ్య జరిగే పోరాటంగా ఈ సినిమా ఉండబోతున్నదని కోలీవుడ్ టాక్. జూన్ 20న 'కుబేర' విడుదల కానుంది. ఇక నాగ్ నటిస్తున్న 'కూలీ' సినిమా విషయానికొస్తే.. ఈ సినిమాను కేవలం రజనీకాంత్‌పై ఉన్న అభిమానంతో చేస్తున్నారు నాగ్. అయితే.. 'కూలీ'లో నాగ్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని తెలుస్తున్నది. ఆగస్ట్ 14న 'కూలీ'ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ రెండు సినిమాల తర్వాత నాగ్ తన 100వ చిత్రాన్ని పట్టాలెక్కిస్తారని సమాచారం. ఈ సినిమాకు పా.కార్తీక్ దర్శకత్వం వహిస్తారట. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమాకి 'కింగ్ 100' అనే టైటిల్‌ని కూడా ఖరారు చేశారని తెలుస్తున్నది. అక్కినేని అభిమానులకు ఇది నిజంగా గుడ్‌న్యూసే.

## అఖిల భారత సైనిక పాఠశాల ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన బయ్యు లక్షణ గంగపుత్ర

**- అభినందించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జాతీయ స్థాయిలో అఖిల భారత సైనిక పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన బయ్యు లక్షణ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ప్రత్యేకంగా అభినందలు తెలుపుతూ బాలిక అమ్మ నాన్నలు బయ్యు భవాని అనిల్ గంగపుత్రలను అభినందిచారు అనంతరం బాలికకు తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కమిటీ వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి తరుపున కుడా వారు అభినందనలు తెలిపారు

## అంబర్ పేట మండలం తహసిల్దార్ గా అన్వర్ హుస్సేన్ బాధ్యతలు



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట మండలం నూతన తహసిల్దార్ గా మహమ్మద్ అన్వర్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాహసిల్దార్ గా ఆ పని చేసిన మీరాబాయి చౌటుప్పల్ తాహసిల్దార్ గా బదిలీపై వెళ్లారు. నల్లగొండ జిల్లా కొండ మల్లెపల్లి మండలం తహసిల్దార్ గా పనిచేసిన అన్వర్ హుస్సేన్ అంబర్ పేట మండలానికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ కార్యాలాని కి వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సకాలంలో కుల ఆదాయ సర్టిఫికెట్లను త్వరగా ఇచ్చే విధంగా అధికారులకు తెలుపుతానని,సంబంధిత పత్రాలను అధికారులు ధ్రువీకరించిన తర్వాత వారికి అందజేస్తారని, మధ్యవర్తుల్ని ఎవరిని నమ్మవద్దని తహసిల్దార్ ఆఫీస్ లో అధికారులతో సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సకాలంలో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## వెండి చెడిలను విరలంగా ఇచ్చిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవలో ఉపయోగించే రెండు వెండి చెడిలను ఆలయానికి విరాళంగా అందజేశారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి. లక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని విరాళం అందజేశారు.చింతల వెంకటేశ్వర్ రెడ్డి కి వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు

## కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఉండవల్లి శ్రీదేవి



పలమనేరు (ప్రశ్న న్యూస్) ఈ నెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ అబ్జర్వర్,మాదిగ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ అరాచకాలు, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించ డమే గాక రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేశారు. పేదల కడుపు నింపే పార్టీ తెలుగుదేశం అయితే పేదల కడుపు కొట్టే పార్టీ వైకాపా అని విమర్శలు గుప్పించారు. కట్టడం తెలుగుదేశం నైజం అయితే కూల్చడం వైకాపా వంతు అన్నారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై ఆమె వ్యంగాస్త్రాలు సంధించారు. కడపలో జరగనున్న మహానాడు పండుగకు వేలాది గా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేడర్ కు ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వి.కోట, బైరెడ్డి పల్లి, పలమనేరు టౌన్, రూరల్, పెద్దపంజాణి, గంగవరం మండలాల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ్, ఆర్బీసీ కుట్టి, నాగరాజు రెడ్డి, ఆనంద్, సోమశేఖర్ గౌడ్ సీనియర్ నాయకులు ఆర్వీ బాలాజీ, రామచంద్ర నాయుడు, ఖాజా పీర్,నాగరాజు, గిరిబాబు లతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు తదితరులున్నారు.

# రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ సులభతరం

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని




**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు గాను ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్వేర్ ను అభివృద్ధిచేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు. జీవీఎంసీ అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికలలో , ఓటర్ల నమోదు,ఓటర్ల లిస్ట్ తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేయు అభ్యర్థుల వివరాలు,నామినేషన్ల జాబితా, ఎన్నికలకు సంబంధించిన తదితర ప్రక్రియలను సులభతరం చేసేందుకు గాను ఆన్లైన్ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుగుచున్నదని, అందుకు సంబంధించిన వివరాలతో కూడిన సాఫ్ట్వేర్ అప్లికేషను ను వివరించి వాటిపై మరిన్ని అవగాహనపరమైన సలహాలను, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుండి తీసుకునేందుకుగాను ఈ సమావేశం ముందుగా జీవీఎంసీ లో ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ ఆన్లైన్ అప్లికేషన్ లో ఎన్నికలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సిడిఎంఎ, కమిషనర్లు,అధికారులు , సిబ్బంది , ఓటర్ పోర్టల్ , పోటీచేయు అభ్యర్థుల పోర్టల్, యొక్క లాగిన్ , వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. ఈ సాఫ్ట్వేర్ నందు 1200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ , వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటర్ లిస్ట్ తయారీ, ఓటరు , పోటీచేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చని, ఓటర్ డోర్ నెంబర్ సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన,డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు , పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థులు పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తులు కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు చాలా సులభతరం చేసేందుకు గానూ ,ఈ సాఫ్ట్వేర్ అభివృద్ధి వలన ఎన్నికల నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమయం వృధా కాకుండా అన్ని వివరాలను వెంటనే సులభంగా లభించే విధంగా ఈ వెబ్సైటు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుచున్నదన్నారు. ఇందుకు సంబంధించి సలహాలను, సూచనలను అధికారులను అడిగి తెలుసుకుని , సాఫ్ట్వేర్ అభివృద్ధి జరిగి ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, పంచాయతీలు సులభంగా జరుపుకోవచ్చునని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలియజేశారు. అనంతరం సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కే.ఎన్. కుమార్ పిపిటి ద్వారా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, అందరు జోనల్ కమిషనర్లు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి రామ్మోహన్రావు, అందరు ఏసీపీలు , తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి గొట్టిపాటి రవి కుమార్



పర్చూరు (ప్రశ్న న్యూస్) పొగాకు రైతులకు ప్రస్తుతం కష్టకాలం నడుస్తోందని, వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. పొగాకు రైతులకు ఇబ్బందులు వచ్చినప్పుడే వారిని ఆదుకోవాలని అన్నారు. కంపెనీల ప్రోత్సాహంతోనే బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేశారని, చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. ఆత్మహత్యలు అనే మాట వినపడరాదు, అలాంటి ఆలోచన రైతుల్లోకి రాకూడదన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో కంపెనీలు ముందుకు రావాలి కోరారు. సమస్యల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. వచ్చే ఏడాది పొగాకు పంట సాగు తగ్గించేలా అధికారులు ప్రణాళికలు పొందించుకోవాలన్నారు. రైతుల బాగుంటేనే, కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరూ ఇలా ఒకరికొకరు సంయమనంతో ముందుకు సాగాలన్నారు. ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, మంత్రి ప్రకటించడంతో ఐటిసి 10 మిలియన్ కు మించి కొనుగోలు చేయాలని, జిపిఐ కంపెనీ 20 మిలియన్లకు పైగా కొనుగోలు చేయాలన్నారు. అలాగే మిగిలిన కంపెనీలు లక్షాలకు మించి పొగాకు కొనుగోలు చేపట్టాలన్నారు. బయ్యర్లు ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్లు



కొత్తపేట (ప్రశ్న న్యూస్)బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలలో భాగంగా రేషన్ వాహనాల రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పలువురు రేషన్ డీలర్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ పంపిణీ అని చెప్పి రేషన్ వాహనాలు ఏర్పాటు చేసినా అవి ఏదో ఒక ఏరియాలో ఉండి మాత్రమే రేషన్ ఇచ్చేవారని లబ్ధిదారులు వాహనం వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవాల్సి వచ్చేదని వారు చెప్పారు.వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కూలి పనులు చేసుకునే వారు పని మానుకుని వేచి చూస్తూ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. అదీకాక రేషన్ వాహనాల వల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు తప్ప ప్రయోజనం పెద్దగా లేదన్నారు.ఈ వాహనాలు రాక మునుపు రేషన్ డీలర్ల వద్ద ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో తెచ్చుకునే వెసులుబాటు ఉండేదన్నారు.అధిక శాతం ప్రజలు రేషన్ దుకాణాల వద్దే సరుకులు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు.రేషన్ డీలర్లకు పూర్వ వైభవం తెచ్చిన కూటమి ప్రభుత్వానికి పలువురు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే సత్యానందరావు ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు

## పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు**



మార్టూరు(ప్రశ్న న్యూస్)ఇసుక దర్శిలో గల ఏలూరు క్యాంపు ఆఫీస్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు , విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ , స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తో పాటు పాల్గొన్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , జిల్లా కలెక్టర్ , సంబంధిత ముఖ్య అధికారులతో కలిసి, పొగాకు రైతులు పొగాకు కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రైతుల సమస్యలను ఆరా తీయడం జరిగింది. వెంటనే సరైన మద్దతు ధరకు పొగాకు పంటను కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీల ప్రతినిధులకు సూచించారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇవ్వడం జరిగింది. పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది వ్యవసాయ మంత్రి అచ్చంనాయుడు హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులతో పొగాకు రైతుల కష్టాలపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో తక్షణమే కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన పొగాకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అచ్చం నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలు ఇన్చార్జులు, రైతు ప్రతినిధులతో పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కోసం పోరాడే ప్రభుత్వమని వెల్లడించారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పొగాకు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లు రైతుల గాలికి వదిలేసి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా తీర్పును కోల్పోయి పొగాకు రైతులు తో మాట్లాడేందుకు రావడం సిగ్గుచేటుగా ఉందని అచ్చం నాయుడు ఈ సందర్భంగా విమర్శించారు మేము రైతుల పక్షాన నిలబడతామని మా ప్రజాప్రతినిధులతో రైతులతో మాట్లాడి సమస్యపై అధ్యయనం చేసి కేంద్రంతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పొగాకు రైతులు నష్టాలను పోతున్నారు పండించిన పొగాకు పంట కొనేనాదులు లేదు దాదాపు దర్శి నియోజకవర్గంలో 30 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు బార్నినీ ల పొగాకు వెయిట్ బర్లి పొగాకు సిరి పొగాకు రకాలు సాగు చేశారు బారినీపొగాకు 25000 కొంటె గాని గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. ఒబేకో బోర్డు కొనుగోలులో కొంత నిరాశక్తితో ఉండడంతో రైతులు ఇబ్బందులు గురవుతున్నారు పొగాకు చెక్కులు వేలం కేంద్రాలకు వెళ్లి వెనక్కు పంపుతున్నారు. రైతులు వెళ్లిన వెనక్కి రావడంతో బాడుగ నష్టపోతూ మానసికంగా కృంగిపోతున్నారు పొదిలి వెల్లంపల్లి కనిగిరి కేంద్రాలలో పొగాకు సరిగా కొనక వెనక్కు వస్తున్నాయి కొంటున్న పొగాకు కూడా 20000 మద్దతు రేటు ప్రకటించడం వల్ల రైతులు నష్టపోతున్నారు ఇక వైట్ బర్లి పొగాకు ప్రైవేట్ కంపెనీలు ఐటిసి జిపిఏ కంపెనీలు కొనుగోలుకు నిరాశక్తి చూపుతున్నాయి పది నుండి 15 వేల లోపు ఉండటం వల్ల రైతులు లబోదిబోమంటున్నారు.

అదేవిధంగా సిరిపుగాకు 20 వేల వరకు కొనాల్సి ఉండగా వేలం కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదు ఇలా దొనకొండ, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో 30 వేల ఎకరాలలో పొగాకు రైతులు ఇబ్బందులు గురవుతున్నారు వెంటనే సంబంధిత టొబాకో అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని మంత్రుల ద్వారా నేను కోరుతున్నాను లేనట్లయితే నేను రైతులు పక్షాన వేలం కేంద్రాల వద్దకు రావాలని కోరుతున్నారు,నన్ను రైతులు ఒత్తిడి చేస్తున్నారు. గ్రామాలకు వెళ్తుంటే వేలం కేంద్రాల వద్ద జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ మీరు ఒకసారి అక్కడికి రావాలని కోరుతున్నారు. దయవుంచి పొగాకు రైతులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు స్పందిస్తూ ప్రతి పొగాకు రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందని డాక్టర్ లక్ష్మీ సందర్భంగా తెలిపారు.

## పల్నాడులో ఇద్దరు టీడీపీ వర్గీయుల హత్య

**పల్నాడు** మాచర్ల నియోజకవర్గంలో శనివారం జంట హత్యలు కలకలం. రేపాయి. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ వర్గీయులు దారుణ హత్యకు గురయ్యారు. బైక్పై వెళ్తున్న ఇద్దరిని ప్రత్యర్థులు కారుతో ఢీ. కొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో నరికారు. మృతులు గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయారు. రాజకీయ కక్షలే ఈ హత్యలకు దారితీసినట్లు పలు అనుమానాలు రేగాయి.

# యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తున్నాం- ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

నగరి(ప్రశ్న న్యూస్) యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి అండగా నిలవడం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు.నగరి లో ఎంఆర్ఎఫ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ప్రారంభించారు. సెలెక్ట్ అయిన యువతకు నియామక పత్రాలు అందించారు.

నగరి నియోజకవర్గం లో యువతకు ఉద్యోగాలు కల్పించడానికి పరిశ్రమల స్థాపన కు కోసలనగరం ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.



## శ్రీ సాయి గ్రామర్ స్కూల్ పై

# చర్యలు తీసుకోవాలి: అనిల్ గోకికర్

**- వేసవి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు**

**- ప్రభుత్వం సెలవులు ప్రకటించిన ప్రైవేటు పాఠశాలలో విద్యాబోధనలు**

**- మార్కుల కోసం విద్యార్థులను జలగల్లా పీడుస్తున్న పాఠశాలలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వేసవి సెలవులు ప్రకటించాక తరగతులు నిర్వహించవద్దని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ప్రక్కన పెట్టి పదవ తరగతి విద్యార్థుల కు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పి ఎన్ టి కాలనీ దిల్ సుఖ్ నగర్ శ్రీ సాయి గ్రామర్ హై స్కూల్ ఉపాధ్యాయులు, వేసవి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని ఆర్టిఐ రక్షక్ హ్యూమన్ రైస్ సొసైటీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ గోకికర్ తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీసాయి గ్రామర్ హై స్కూల్ లో పదవతరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని పాఠశాలకు వెళ్లి చూడగా అక్కడ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలను వెంటనే మూసివేయాలని ప్రభుత్వం సెలవులు ప్రకటించిన సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు రద్దు చేయాలని, సెలవుల్లో కూడా తరగతుల నిర్వహించే పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో


ప్రజాప్రశ్న

వేసవి సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు

క్లాసులు నడపవచ్చా.?

- డీఈవో, ఎంఈఓ. లకు ఫోన్ చేసిన స్పందించరు ఎందుకు.?

- ప్రభుత్వం సెలవులు ప్రకటించిన ప్రైవేటు పాఠశాలలో యదేచ్ఛగా విద్యాబోధనలు

- డబ్బుల కోసం విద్యార్థులను జలగల్లా పీడుస్తున్న ఉపాధ్యాయులు




ఆర్టిఏ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు నందాల అనిల్, మాధవ కృష్ణ, కళ్యాణ్, తదితరులు ఫిర్యాదు చేశారు.

## అబద్ధాల పునాదులపై

# బిఆర్ఎస్ నడుస్తోంది: మంత్రి సీతక్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అబద్ధాల పునాదులపై బిఆర్ఎస్ నడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత అన్న దెయ్యం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కావొచ్చునని, దెయ్యం అనేక రూపాలు మార్చుకుంటుందని సీతక్క అన్నారు. సిఎం రేవంత్ రెడ్డిపై కెటిఆర్ చేసిన విమర్శలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. సిస్టర్ స్ట్రోక్ తో కెటిఆర్ కు చిన్న మెదడు చితికిపోయిందని చురకలంటించారు. ప్రాజెక్టులో కమిషన్ తీసుకున్నప్పుడు లేని భయం, కమిషన్ ముందుకు రావడానికి భయం ఎందుకు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి కెటిఆర్ కు లేదని సీతక్క పేర్కొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఏసీపీ విఠల్

# ఆస్తుల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**బేగంపేట డీసీపీ సుస్మిత మీద కూడ ఏసీబీ దాడులు నిర్వహించాలి**

**సుష్మిత బంధువుల ఇంట్లో సోదాలు నిర్వహిస్తే దాదాపు 100 కోట్లు వరకు ఆయిన లభ్యం కావొచ్చు.?**



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి విఠల్ రావు ఆస్తుల్ని ప్రభుత్వం స్వాధీనం పరచుకోవాలని ఆయన సర్వీస్ లో ఉన్నప్పుడు తీసుకున్న జీతం మొత్తము ప్రభుత్వం రికవరీ చేయాలని, తన ఇంటిని జప్తు చేయాలని విఠల్ రావు బంధువుల ఇంట్లో సోదాలు నిర్వహించాలి ప్రముఖ పాత్రికేయులు సూరన్న ప్రభుత్వానికి తెలిపారు. టౌన్ ప్లానింగ్ లో ఎన్నో అవినీతి అక్రమాలకు పాలుపడ్డాడని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించే వారు కాదని ఆర్టిఐకి



ఫిర్యాదులకు సమాధానం కూడా ఇచ్చేవాడు కాదని, టౌన్ ప్లానింగ్ అధికారుల్లోనే అవినీతి పరుడు విఠల్ రావు అయితే దొరకని అవినీతి పరులు కూడా ప్రతి మున్సిపల్ కార్యాలయంలో చాలామంది ఉన్నారని,విడతల వారిగా అందరి పేర్లను ఏసీబీ అధికారులకు తెలియజేస్తానని అన్నారు.

### ప్రభుత్వం ఇస్తున్న జీతాలతో బ్రతకలేరా.?

ప్రభుత్వం ఇస్తున్న జీతాలు లక్షలలో తీసుకుంటున్న కూడా డబ్బు పై వ్యామోహంతో లంచాలకు ఆశపడి విలువలను పోగొట్టుకుంటున్నారని సాక్షాత్తు సూరన్న, సురేష్ గొర్లపల్లి ఆధ్వర్యంలో 70 కు పైగా ఫిర్యాదులు సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఇచ్చేస్తే చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని వాటికి కొన్నింటికి నోటీసులు పంపించి మరికొన్నింటిని గాలికి వదిలేశారని అంటే ఎంత స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఏసీబీ అధికారులు ఆలోచించాలన్నారు.

టౌన్ ప్లానింగ్ ఏసీపీ విఠల్ కి జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఎన్నో మార్లు చెప్పిన కూడా నిమ్మకు నీరేతనట్టు ఎవరు ఏమి చెప్పినా తనకు నచ్చింది మాత్రమే విఠల్ చేసేవాడని చివరికి ఏసీబీ అధికారుల చిక్కాడని,ఒకే భవనం నుండి 8 లక్షలు ఆశించిన ఘనత ఏసిపి విఠల్ దే అన్నారు. ఈ లెక్కన సికింద్రాబాద్ జోన్ లో దాదాపు 400 లకు పైగా అక్రమ నిర్మాణాలు ప్రస్తుతం ఉన్నాయి.

ఈ అక్రమ నిర్మాణాల నుండి దాదాపు విఠల్ రావు కనీసం 200 కోట్లయిన వెనకేసుకొని ఉంటారని అన్నారు.అవినీతి అధికారులకు తగిన గుణపాఠం చెప్పాలని సూరన్న డిమాండ్ చేస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ డిసిపి సుస్మిత అవినీతిపై చర్యలు తీసుకోండి

అదే విదంగా బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డీసీపీ సుస్మిత కూడా విపరీతంగా లంచాలకు అలవాటు పడినట్లు ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. దానికి తోడు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా వాళ్లతో సహకరించడం కోర్టుని ఆశ్రయించమని సలహాలు ఇవ్వడం చేస్తున్నారని కోర్టు స్టే పేరుతో డిసిపి సుస్మిత స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఏకమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిర్మాణదారుల నుండి లక్షలలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయని సూరన్న పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి పరులే అధికంగా చెలమాని అవుతున్నారని అన్నారు. డిసిపి సుష్మత బాధ్యతారాహిత్యంలో విధులు నిర్వహిస్తున్నారని దానితో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం భారీగా గండి కొడుతున్నారని ఆమె పై వెంటనే ఏసీబీ అధికారులు దాడులు చేయాలని కోరారు.ఇకనైనా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్మించే అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలకకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులపై ప్రభుత్వం శాఖపరమైన చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికితే శాఖ పరమైన చర్యలు తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూరన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీకి

# షాకిచ్చిన కోర్టు..

## నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీకి జార్ఖండ్‌లోని చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యేల కోర్టు షాకిచ్చింది. ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జూన్ 26న ఆయన కోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నాయకుడు ప్రతాప్ కటియార్ పరువు నష్టం పిటిషన్ వేశారు.రాహుల్ గాంధీ తన ప్రసంగంలో హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బిజెపి అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని చేసిన వ్యాఖ్యలు బిజెపి సభ్యులకు పరువు నష్టం కలిగించేలా ఉందని కటియార్ జూలై 9, 2018న చైబాసాలోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (అఏఓ) కోర్టులో ఫిర్యాదు చేశారు. అయితే, జార్ఖండ్ హైకోర్టు సూచన మేరకు, పరువు నష్టం కేసును ఫిబ్రవరి 2020లో రాంచీలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. చివరికి ఈ కేసును చైబాసాలోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టుకు తిరిగి పంపించారు. దీంతో పిటిషన్ ను పరిగణలోకి తీసుకున్న మేజిస్ట్రేట్.. రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు.

# బ్యాండ్ బాజ్గయా ఎస్సై కా

# ఎసిబి కబ్జా మే శంకర్ జీ




**- ఎసిబి వలలో అవినీతి ఎస్సై శంకర్.**

**- జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై శంకర్ ఎసిబి వలలో పడ్డాడు.**

**- బ్యాండ్ కొట్టే వారిపై కేసు నమోదు.సీజ్ అయినా సామాగ్రి ఇవ్వాలంటే డబ్బులు డిమాండ్ చేసిన ఎస్సై.**

**- అధికారి వేధింపులు తాళలేక ఎసిబి అధికారులను ఆశ్రయించిన బాధితుడు.**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి లేక,వయస్సు మీద పడి నాన ఇబ్బందులకు గురవుతున్నారు నేటి యువత.ప్రభుత్వ ఉద్యోగం కోసం అహర్నిశలు శ్రమించి పరిక్షలు రాస్తే అవకాశాలు రాక నిరాశతో ప్రైవేటు జాబ్స్ తోసర్దుకుంటున్నారు.ఈ పోటీ ప్రపంచంలో ప్రతిభకు పట్టం కడుతున్నారు.అదృష్టమో, దురదృష్టమో సర్కార్ కొలువు వస్తే టేబుల్ కింద చెయ్యి చాపి జేబులు నింపుకుంటున్న కంత్రీగాండ్లా కహానీలు ఎక్కువైపోతున్నాయి.వీరి బారిన పడిన అమాయక ప్రజలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు.చేసేది లేక విసిగిపోయిన అమాయకులు "అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయిస్తున్నారు.మొన్న జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్.ఓ బిల్డింగ్ ఎన్ ఓసి ఇవ్వాలంటే అక్షరాల ఎనిమిది లక్షల రూపాయలు లంచంగా ఇవ్వాల్సిందే అంటూ సార్ తెలపడంతో దిమ్మ తిరిగిన సదరు వ్యక్తి "అనిశ"ని ఆశ్రయించారు.ఇలాంటి త్రిమింగలాలు సర్కార్ కొలువు లల్లో కొక్కోలలుగా దర్శనమిస్తున్నారు.తస్మత్ జాగ్రత్త.ఇలాంటి వాళ్ళ పై య్యాంటి కరప్షన్ బ్యూరో కి ఫిర్యాదు చేస్తే చాలు అంత అధికారులే చూసుకుంటారు. జోనల్ అసిస్టెంట్ ప్లానర్ ఎన్వోసి కేసులో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేసిన ఇరవై నాలుగు గంటలు గడవక ముందే నిన్న జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ శుభకారిక్రమంలో బ్యాండ్ మేళం మోతాదుకు మించి మోగించారని జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్ కేసు నమోదు చేశారు.అలాగే వారి వద్ద నుంచి బ్యాండ్ సామాగ్రిని సీజ్ చేశారు.కేసు నుంచి విముక్తి



చేయాలంటే పదిహేను వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎస్సై ఏసీబీకి చిక్కిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషనులో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బల్కంపేటకి చెందిన హరి కమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యానికి హాజరై బ్యాండ్ వాయించారు. శబ్ద కాలుష్యానికి పాలపడుతున్నారని ఫిర్యాదు రావడంతో ఆ బ్యాండ్ కు చెందిన వాహనాన్ని సామాగ్రిని ఎస్సై శంకర్ సీజ్ చేసాడు.ఆ వాహనాన్ని సామాగ్రిని హరికమల్ బ్యాండ్ సిబ్బందికి తిరిగి ఇచ్చేందుకు 15 వేల రూపాయలు డిమాండ్ చేశాడు.ఆ మొత్తాన్ని జగద్గిరిగుట్టకు చెందిన నాగేందర్ ను మధ్యవర్తిగా పెట్టుకొని,ఆ మొత్తాన్ని తనకు ఇవ్వాలని బాధితున్ని కోరాడు.ఎస్సై వేధింపులు తాళలేక,బాధితుడు ఏసీబీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా,ఎస్సై డిమాండ్ మేరకు నిన్న శనివారం ఉదయం బాధితుడు 15 వేల రూపాయల నగదును మధ్యవర్తి నాగేందర్ కు అందజేశారు.అతడు ఆ మొత్తాన్ని ఎస్సై కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన ఎస్సై శంకర్,అతనికి సహకరించిన నాగేందర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588